వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శనివారం, 26 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఆసిఫాబాద్ ఎమ్మెల్యేకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, అక్టోబరు 25:** ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మికి హైకోర్టులో ఊరట లభించింది. ఆమె ఎన్నిక చెల్లదని పేర్కొంటూ, కాంగ్రెస్ నేత అజ్మీరా శ్యాం దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం కొట్టేసింది. లక్ష్మి తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆదాయపు పన్ను వివరాలను దాచిపెట్టారని, అందువల్ల ఆ ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ ఆయన ఎలక్షన్ పిటిషన్ (ఈపీ) దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం.. కేసులో మెరిట్స్ లేకపోవడంతో కొట్టేస్తున్నట్లు ప్రకటించింది.

## నేడు క్యాబినెట్ భేటీ..

**హైదరాబాద్, అక్టోబరు 25:** రాష్ట్ర మంత్రి మండలి శనివారం సచివాలయంలో సమావేశం కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సాయంత్రం 4గంటలకు జరగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ప్రధానంగా రైతుభరోసా పథకం అమలు, అందుకు సంబం?ధించిన అంశాలతోపాటు రైతుబీమా పైనా చర్చించనున్నారు. కాగా, ధాన్యం కొనుగోలు పాలసీ రూపకల్పన కోసం ఏర్పాటైన క్యాబినెట్ సబ్‌కమిటీ ఇప్పటికే ఒక నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందించింది.

# దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష

## గుజరాత్‌లోని పటేల్ విగ్రహం తరహాలో బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం!



- పదేళ్లు ప్రధానిగా మోదీ చేసిందేంటి?
- మూసీ పునరుజ్జీవం, తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీలు అడ్డు తగులుతున్నాయ్
- ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్
- దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీ కావాలి
- వర్సిటీ బిల్లుపై అధికారులకు ఆదేశాలు

> తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలు ఎన్నుకుంటేనే మేము అధికారంలోకి వచ్చాం. ప్రభుత్వాన్ని పనిచేయనివ్వండి.. మీకు నచ్చకపోతే ఇంట్లో కూర్చోండి. మా ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే.. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతోనైనా కేసీఆర్ ప్రజల ఆలోచనను అర్థం చేసుకోవాలి. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సర్కారును పడగొట్టాలని చూశారు. కానీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే నాకు మద్దతుగా నిలిచారు. - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 25:** హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గుజరాత్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం తరహాలోనే బాపూఘాట్‌లోనూ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు. శుక్రవారం ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సీఎం మాట్లాడారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. గుజరాత్‌లో బీజేపీ వాళ్లు సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మాత్రం ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నందునే తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయనివ్వకుండా అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. అయినా.. గాంధీ వారసులుగా తాము బాపూఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. ఇక దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్ ఆరోపించారు. ఈ రాష్ట్రాలకు ప్రధాని మోదీ అందించిన - మిగతా 2వ పేజీలో



## కాల్మొక్తం సారూ.. పత్తి కొనండి!

- పత్తి రైతులకు తప్పని పడిగాపులు
- ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- పత్తి కొనుగోలు చేయని సీసీఐ అధికారులు
- కలెక్టర్ కాళ్లు మొక్కి విన్నవించిన రైతులు
- అయినా కొనకపోవడంతో రోడ్డెక్కి నిరసన

**ఆదిలాబాద్, అక్టోబర్25:** అది ఆదిలాబాద్ మార్కెట్ యార్డు.. శుక్రవారం పత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తామని అధికారులు చెప్పడంతో వందలాది మంది రైతులు దాదాపు 300 వాహనాల్లో పత్తిని తీసుకుని వచ్చారు. పత్తి కొనుగోళ్లు ప్రారంభించేందుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కలెక్టర్ రాజర్షి షా కూడా వచ్చారు. ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి కొనుగోళ్లు ప్రారంభించారు. కలెక్టర్ రాజర్షి షా సమక్షంలో అధికారులు - మిగతా 2వ పేజీలో



## సచివాలయ ముట్టడికి యత్నం.. ఉద్రిక్తత

- టీజీఎస్పీ పోలీస్ కుటుంబాలు
- కొండాపూర్, యూసుఫ్‌గూడలో ధర్నా
- టీజీఎస్పీ సర్క్యులర్ తాత్కాలికంగా నిలిపివేత

**ఖైరతాబాద్/గచ్చిబౌలి/హైదరాబాద్, అక్టోబరు 25:** తెలంగాణ స్పెషల్ పోలీస(టీజీఎస్పీ) బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుళ్లు 24 గంటల పాటు ఉద్యోగాలంటూ ఇళ్లకు రావడం లేదని.. కనీసం మంచి, చెడుల సమయంలో సైతం సెలవులు ఇవ్వడం లేదని వారి కుటుంబ సభ్యులు వాపోయారు. మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. అందరు కానిస్టేబుళ్లలానే తమ వారు కూడా ఎంపికైనా.. వారిని తక్కువగా చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకచోట ఉద్యోగంలో ఉంచకుండా - మిగతా 2వ పేజీలో



## దొరా.. మా భూములు లాక్కోవద్దు

- మీ కాళ్లు మొక్కుతం..
- మమ్మల్ని బతకనీయండి
- ప్రాణాలైనా ఇస్తాం కానీ భూములివ్వం
- కాంగ్రెస్ మండలాధ్యక్షుడిపై దాడికి యత్నం.. ఉద్రిక్తత

**కొడంగల్, దుద్యాల్:** 'దొరా.. మీ కాళ్లు మొక్కుతాం. మమ్మల్ని బతకనీయండి. ప్రాణాలైనా ఇస్తాం కానీ ఫార్మా కంపెనీల కోసం భూములు మాత్రం ఇవ్వం'అంటూ వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం లగచర్ల, రోటిబం డతండా గిరిజన రైతులు అధికారులను వేడుకున్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటు కోసం దుద్యాల్ - మిగతా 2వ పేజీలో

## 9 గంటల పాటు విచారణ




- కేసులో 2 పేర్లు తెరపైకి
- మరికొందరికి నోటీసులిచ్చే అవకాశం
- వెయ్యి కోట్ల భూమికి టెండర్
- అమోయ్‌పై ఈడీకి మరో ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 25:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం భూదాన్ భూముల బదలాయింపు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. కుంభకోణం జరిగినపుడు కలెక్టర్‌గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అమోయ్ కుమార్‌ను శుక్రవారం వరుసగా మూడోరోజు తన - మిగతా 2వ పేజీలో



## మంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలా..

- కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాలో మంత్రి కొండా సురేఖపై కోర్టు ఆగ్రహం
- ఈ విషయమై మరోసారి కేటీఆర్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని సూచన
- మంత్రి మాట్లాడిన వీడియోలు, వార్తలు తొలగించాలని ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 25:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన రూ.100 కోట్ల సివిల్ పరువు నష్టం - మిగతా 2వ పేజీలో

## సోనియా అల్లుడి కోసమే మూసీ ప్రాజెక్టు

### కూల్చివేత నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు



- మూసీపై రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా..
- మూడు నెలలు పేదల ఇళ్లలో ఉంటా
- సీఎం వచ్చి బాధితుల్ని పరామర్శించగలరా?
- పేదల జోలికి వెళ్లకుంటే మద్దతిస్తాం: కిషన్‌రెడ్డి
- గుడి పేరుతో ఆయన ఇక్కడికొచ్చి
- కాంట్రాక్టు మాట్లాడుకున్నారు: బండి సంజయ్
- మూసీ సుందరీకరణ నిర్వాసితులకు అండగా
- ఇందిరాపార్కు వద్ద బీజేపీ మహాధర్నా

**హైదరాబాద్/కవాడిగూడ:** 'మూసీలో పేదల ఇళ్లు కూల్చితే తెలంగాణ రణరంగంగా మారుతుంది. పేదలు ఆక్రోశంతో తిరగబడితే ఏ పోలీసులూ అడ్డుకోలేరు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేదల ఇళ్ల కూల్చివేతల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. మేం కూడా కూల్చివేతలను అడుగడుగునా అడ్డుకుంటాం. సీఎం రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్‌ను మేం స్వీకరిస్తున్నాం. మూసీ పరీవాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లల్లో ఉండేందుకు మేం సిద్ధం..'అని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద మూసీ, హైడ్రా కూల్చివేతలకు నిరసనగా 'చేయి చేసిన కీడు...మూసీ బాధితులకు బీజేపీ తోడు'పేరిట నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. 'మూసీ ప్రక్షాళనకు, - మిగతా 2వ పేజీలో

## తుస్సు బాంబులు నన్నేం చేస్తయ్!

- ఒరిజినల్ బాంబులకే భయపడలేదు
- చావుకైనా తెగించి కొట్లాడుతాం..
- ఎన్నికేసులు పెడతారో పెట్టుకోండి..
- మేమొచ్చాక మిత్తితో సహా తిరిగిస్తం
- విద్యుత్తు చార్జీల పెంచితే ప్రజా ఉద్యమం

2లో

### పార్టీమారినవారు రాజకీయ వ్యభిచారులు: కేటీఆర్ ఫైర్



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శనివారం, 26 అక్టోబర్, 2024

# కాల్మొక్తం సారూ.. పత్తి కొనండి!

(మొదటి పేజీ తరువాయి)

వేలం పాట చేపట్టారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సీసీఐ) క్వింటాల్కు రూ. 7521 ప్రకటించగా ప్రైవేట్ వ్యాపారులు కూడా వేలంలో పాల్గొన్నారు. 8 శాతం తేమతో క్వింటాల్కు రూ. 7150 వరకు చెల్లిస్తామని వేలం పాటలో వ్యాపారులు సూచించారు. ఇంతకు మించి చెల్లించేది లేదని తెగేసి చెప్పారు. ధర పెంచాలని కలెక్టర్ సూచించినా వ్యాపారులు ఒప్పుకోలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కలెక్టర్ కోరినా వ్యాపారులు ససేమిరా అన్నారు. దీంతో విసిగిపోయి వెళ్లిపోతుండగా ఓరైతు కలెక్టర్ కాళ్లు పట్టుకుని కాల్మొక్తం సారూ.. పత్తి కొనండి అంటూ బతిమిలాడిన దృశ్యం రైతుల కండ్లలో కన్నీళ్లు తెప్పించింది.

**కొనుగోళ్లకు సీసీఐ నిరాకరణ:** మార్కెట్యార్డులో ఒకటో కాంటా వద్ద రైతులు తీసుకువచ్చిన పత్తిలో తేమ శాతాన్ని పరిశీలించగా 19 శాతానికి పైగా వచ్చింది. 12 శాతానికి మించి ఎక్కువ తేమ ఉంటే నిబంధనల ప్రకారం కొనుగోలు చేయడం కుదరదని సీసీఐ అధికారులు సూచించారు.

**కలెక్టర్ వాహనాన్ని అడ్డుకున్న రైతులు..:** మధ్యాహ్నం సమయంలో కలెక్టర్ తిరిగివెళు ‌్తండగా రైతులు వాహనానికి అడ్డంగా నిల్చున్నారు. ఓ రైతు కలెక్టర్ కాళ్లుమెక్కి పత్తి కొనుగోలు చేయాలని కోరాడు. మార్కెట్యార్డు ఎ దుట, పాత జాతీయ రహదారి పంజాబ్ చౌక్ వద్ద రాస్తారోకో చేశారు. కాంగ్రెస్ ప్రభుతం, రేవంత్రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పంట కొనుగోళ్లు రాత్రి వరకు జరుగకపోవడంతో వందలాది మంది రైతులు తిండి, తిప్పలు లేక ఇబ్బందులు పడ్డారు.

# సచివాలయ ముట్టడికి యత్నం.. ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రమంతా తిప్పుతూ సెలవులు ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల నిరసనలు తెలిపినా ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో శుక్రవారం సచివాలయ ముట్టడికి యత్నించారు. దీంతో టీజీఎస్పీ సిబ్బంది భార్యలతో పాటు వారి కుటుంబ సభ్యులను మహిళా కానిస్టేబుళ్లు అరెస్టు చేశారు. కానిస్టేబుళ్ల భార్యలు, పసి పిల్లలతో ఆందోళనకు దిగడం, అరెస్టుల సమయంలో చిన్నపిల్లల ఏడుపులు, మహిళల ఆర్తనాదాలతో సచివాలయం ప్రాంతం అట్టుడికిపోయింది. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో 15 రోజులు డ్యూటీలు వేసేవారని, ప్రస్తుతం 26 రోజులు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ఆరోపించారు. పసి పిల్లలతో ఇంట్లో ఉంటున్నామని, ఇళ్లలో పెద్దలను కూడా చూసుకోవడం లేదని, ఈ ఉద్యోగాల కారణంగా తమ కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోయారు. స్పెషల్ పోలీసులకూ ఇతర పోలీసుల్లాగే ఒకే చోట కనీసం ఐదేళ్లు ఉద్యోగం చేసే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. ఆందోళనకారులను మహిళా కానిస్టేబుళ్లు అయిష్టంగానే అరెస్టు చేశారు. అరెస్టుల సమయంలో కొందరు పోలీసులను పరుగులు పెట్టించారు.

**టీజీఎస్పీ సర్క్యులర్ తాత్కాలికంగా నిలిపివేత**

టీజీఎస్పీ పునర్విభజనకు సబంధించి జారీ చేసిన సర్క్యులర్ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు బెటాలియన్స్ అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ ప్రకటించారు. ఈ నెల 10న జారీ చేసిన సర్క్యులర్పై సిబ్బంది కుటుంబ సభ్యులు ఆందోళనలకు దిగారు. ఈ నేపథ్యంలో సర్క్యులర్ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జైన్ తెలిపారు.

# దొరా.. మా భూములు లాక్కోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

మండలంలో 1,358 ఎకరాల భూసేకరణలో భాగంగా శుక్రవారం ఆయా గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్తోపాటు జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని... సంబంధిత రైతులు, స్థానికులకు ముందుగానే సమాచారం అందించారు. కానీ సమావేశం మొదలవకముందే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో ప్రజాభియాప్రాయ సేకరణ భేటీ రద్దయింది.

**ఏం జరిగిందంటే..:** కాంగ్రెస్ పార్టీ దుద్యాల్ మండల కమిటీ అధ్యక్షుడు ఆవుటి శేఖర్ హైదరాబాద్ నుంచి లగచర్లకు బయలుదేరగ రోటిబండ తండా వద్ద ప్రతిపాదిత ఫార్మా కంపెనీల వల్ల భూములు కోల్పోనున్న గిరిజన రైతులు ఆయనతో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో గిరిజనులు, శేఖర్కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. శేఖర్ తమను కులం పేరుతో దూషించారంటూ తండావాసులు ఆయనపై దాడికి యత్నించారు. అప్పటికే అక్కడ మోహరించిన పోలీసులు అప్రమత్తమై ఆయన్ను పక్కనే ఉన్న పంచాయతీ భవనంలోకి తీసుకెళ్లారు. తమకు భూములు కోల్పోయే పరిస్థితి తలెత్తడానికి కూడా ఆయనే కారణమని ఆరోపిస్తూ తండావాసులు పంచాయతీ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. కొందరు పంచాయతీ భవనంపైకి ఎక్కి బండరాళ్లతో రేకులను పగలగొట్టే ప్రయత్నం చేయగా మరి కొందరు అక్కడే ఉన్న హైమాస్ట్ లైట్ స్తంభాన్ని పెకిలించి దానితో తలుపులు బద్దలు కొట్టేందుకు విఫలయత్నం చేశారు. ఇంకొందరు శేఖర్ కారుపై రాళ్లతో దాడిచేశారు. ఈ క్రమంలో పోలీసులు, గిరిజనులకు మధ్య తోపులాట చోటుచేసు కొని పలువురు మహిళలు కిందపడి గాయపడ్డారు. పరిస్థితి చేజారుతోందని గమనించిన పోలీసులు లాఠీచార్జీ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దీంతో కొంత వెనక్కి తగ్గిన ఆందోళనకారులు శేఖర్తో తమకు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఎస్పీ నారాయణరెడ్డి అక్కడకు చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. అదనపు బలగాలను రప్పించి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం శేఖర్ను అక్కడి నుంచి తరలించారు.

**ఫార్మా వద్దు.. పరిహారం వద్దు**

ఎకరా, రెండెకరాల భూములను ఇచ్చేస్తే మేమెలా బతకాలని గిరిజనులు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఎస్పీ నారాయణ ఎదుట విలపించారు. ప్రభుత్వం అందించే పరిహారం వద్దని.. తమ జోలికి రావొద్దని వేడుకున్నారు. దీనిపై లింగ్యా నాయక్, ఎస్పీ నారాయణ స్పందిస్తూ ప్రభుత్వం దౌర్జన్యంగా ఎవరి భూములను లాక్కోదని స్పష్టం చేశారు.

# రిపోర్టు అన్నారు...రిక్తహస్తం చూపారు!

- మంత్రివర్గ ఉపసంఘం నివేదికను సీఎస్ బయటపెట్టకపోవడంపై అసంతృప్తి..
- నేటి కేబినెట్లో తేల్చకుంటే భవిష్యత్ కార్యాచరణ
- ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆవేదన

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నేతలు శుక్రవారం సమావేశమయ్యారు. 317 జీవో వల్ల ఎదురైన సమస్యలపై తమ వాదనను సీఎస్ ముందు ఉంచారు. వాటన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సీఎస్ హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గురువారం భేటీ కావడం తెలిసిందే. ఆర్థిక అంశాలపై మార్చి వరకు వేచి ఉండాలని సూచించిన ఆయన.. 317 జీవో ద్వారా జరిగిన తప్పిదాలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని.. ఈ దిశగా వేసిన మంత్రివర్గ ఉపసంఘం నివేదికను సీఎస్ సమక్షంలో పరిశీలించాలని ఉద్యోగులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాల నేతలు శుక్రవారం సీఎస్ను కలిశారు. అయితే మంత్రివర్గ ఉససంఘం 317 సమస్యల పరిష్కారానికి సూచించిన సాధ్యాసాధ్యాలను సీఎస్ బహిర్గతపరచలేదని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. నివేదిక చూపిస్తామని పిలిచి సూచనలు ఇవ్వాలంటూ పంపాశారని పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

# దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

చాలా తక్కువ అని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే.. దక్షిణాది రాష్ట్రాల నుంచే పన్నులు ఎక్కువగా చెల్లిస్తున్నామని, అయినా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువగా ఉంటోందన్నారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పంపించే ప్రతి రూపాయిలో కేవలం 40 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరప్రదేశ్ నుంచి మాత్రం కేంద్రానికి రూపాయి వెళ్తే.. రూ.7 వస్తున్నాయని, బిహార్కు రూ.6వెనక్కి వస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా.. నిధుల విషయంలో మాత్రం వివక్షే ఎదురవుతోందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఉత్తర భారతదేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణమన్నారు. గతంలో ఉత్తరాది నుంచి ఎవరైనా ప్రధాని అయితే.. దక్షిణాదికి చెందిన వ్యక్తిని రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందని తెలిపారు. మోదీ వచ్చాక ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు. మూడు సార్లు అధికారం చేపట్టి.. దేశ ప్రజల కోసం ఏ సంస్కరణలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. పార్టీలను విడగొట్టి,, ప్రభుత్వాలను పడగొట్టేందుకు పనిచేయడం తప్ప.. ప్రధానిగా ప్రజలకు మోదీ పార్టీ చేసిందేమీలేదని ఆరోపించారు. భావోద్వేగ రాజకీయాలతో ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**కేసీఆర్ బయటకు ఎందుకు రావడంలేదు?**

పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సీఎం కేసీఆర్.. పదిసార్లు కూడా సెక్రటేరియట్కు రాలేదని రేవంత్రెడ్డి అన్నారు.



ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని తెలిపారు. కేసీఆర్కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. "కేసీఆర్ తనకు తానే స్వాతంత్ర్య సమరయోధుడినని చెప్పుకొంటారు. ఫాంహౌసలో పడుకొంటారు. పదేళ్లలో ఒక్కసారి కూడా సచివాలయానికి రాలేదు. గత పది నెలల్లో ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఎందుకు రావట్లేదు? తానొక జమీందార్గా, ప్రజలందరూ గులాములుగా కేసీఆర్ భావిస్తుంటారు. అందుకే బయటకు రావడంలేదు" అని రేవంత్ అన్నారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగురోడ్డు, రేడార్ స్టేషన్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతిని సాధించి గుజరాత్కు పోటీ ఇస్తుందనే విషయం తెలిసే తమ ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయని రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్రమంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబడతారని అన్నారు. అయినా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తే తప్పేంటని ప్రశ్నించారు.

## నవంబరు నెలాఖరులోగా క్రీడా పాలసీ

దేశంలోనే అత్యుత్తమంగా ఉండేలా రాష్ట్ర క్రీడా పాలసీని రూపొందించాలని సీఎం రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. తుది ముసాయిదాను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం క్రీడాకారులు, నిపుణులతో సంప్రదించడంతోపాటు విస్తృతంగా అధ్యయనం చేయాలన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని సూచించారు. క్రీడా పాలసీపై శుక్రవారం తన నివాసంలో అ?ధికారులతో సీఎం సమీక్షించారు. మరో పది రోజుల్లోనే క్రీడా పాలసీకి సంబంధించిన గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ, స్పోర్ట్స్ అ?థారిటీ ఆఫ్ తెలంగాణకు సంబంధించిన పలు అంశాలను అధికారులు వివరించగా.. సీఎం పలు మార్పుచేర్పులను సూచించారు. దక్షిణకొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఆస్ట్రేలియాలోని క్వీన్స్ల్యాండ్ వర్సిటీ విధానాలపై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్ను తయారుచేయాలని, రెండేళ్లలో నేషనల్గేమ్స్కు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా ఒలింపిక్ అసోసియేషన్ను సంప్రదించాలని అన్నారు.

# సోనియా అల్లుడి కోసమే మూసీ ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి)

సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు. అయితే పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా మూసీ సుందరీకరణ చేయాలి. మూసీకి రెండువైపులా రిటైనింగ్వాల్ నిర్మించాక సుందరీకరణ చేపట్టాలి. అప్పుడు బీజేపీ కార్యకర్తలు కరసేవ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు. అలాకాకుండా పేదల ఇళ్లు కూల్చాలనుకుంటే మాత్రం ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటాం. మూసీ పరీవాహక ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి, వివరాలు సేకరించి రానున్న రోజుల్లో పేదల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. అనేక ఏళ్ల నుంచి ఉంటున్న ఇళ్లను ఎలా కూలుస్తారు ? మూసీ పరీవాహక ప్రాంతం చరిత్ర రేవంత్రెడ్డికి తెలుసా? మూసీలో అనేక ప్రాంతాల డ్రైనేజీ నీరు కలుస్తోంది. దాన్ని మళ్లించకుండా, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (ఎస్టీపీలు) నిర్మించకుండా మూసీ ప్రక్షాళన చేయలేరు..'అని కిషన్రెడ్డి చెప్పారు. ముందుగా హైదరాబాద్లోని అనేకచోట్ల భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాక మూసీ సుందరీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో అనేక హామీలిచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, తమ మోసపూరిత వైఖరి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చుతామంటోందని ధ్వజమెత్తారు.

**మూసీ పునరుజ్జీవం అతి పెద్ద స్కామ్: బండి సంజయ్**

'మూసీ పునరుజ్జీవం అతి పెద్ద స్కామ్. మూసీ దుస్థితికి ప్రధాన కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్లే. లండన్, సియోల్ కాదు.. మూసీ బాధితుల వద్దకు వెళ్లే దమ్ము సీఎంకు, మంత్రులకు ఉందా? మీ అల్లుడి (వాద్రా) కోసం మూసీ దోపిడీకి ప్లాన్ చేస్తారా? మూసీ బాధితులకు మేం అండగా ఉంటాం..'అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. సీఎం రేవంత్రెడ్డికి దమ్ముంటే మూసీ ప్రాజెక్టుకు లక్షన్నరకోట్లు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూసీ ప్రక్షాళనకు, ఇళ్ల కూల్చివేతలకు సంబంధం ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు.

**సీఎం మాతో మూసీ పర్యటనకు రావాలి: ఏలేటి మహేశ్వరరెడ్డి**

సీఎం రేవంత్ తమతోపాటు మూసీ పర్యటనకు రావాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళనకు ప్రజల్లో ఒక్కరు ఒప్పుకున్నా తాము వెనక్కి తగ్గుతామని సవాల్ చేశారు. మీ కమీషన్ల కోసం సామాన్య ప్రజలను రోడ్డున పడేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు సమన్వయకర్తగా నిర్వహించిన ఈ ధర్నాలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, ధన్పాల్ సూర్యనారాయణ, రామారావు పటేల్, పలువురు పార్టీ నేతలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. మూసీ ప్రభావిత ప్రాంతాల్లోని పలువురు మహిళలు ఈ సందర్భంగా తమ సమస్యలను వివరిస్తూ కన్నీరు పెట్టుకున్నారు.

# మంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలా.. ?

(మొదటి పేజీ తరువాయి)

దావా కేసుకు సంబంధించి మంత్రి కొండా సురేఖపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సినీ నటులు నాగచైతన్య–సమంతల విడాకుల విషయ మ్మీద కేటీఆర్పై సురేఖ చేసిన వ్యాఖ్యలు సమాజంపై చెడు ప్రభావం చూపే అవకాశముందని, అందుకే ప్రజా వీక్షక సాధానాల్లో ఈ ఉదంతానికి సంబంధించిన సమాచారాన్నంతా వెంటనే తొలగించాలని ఆదేశించింది. బాధ్యత గల ఓ మహిళా మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోందని జడ్జి విస్మయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మంత్రి పదవిలో ఉండి అసభ్య కరంగా మాట్లాడటం తగదని సురేఖను మందలించింది. ఈ విషయమై మరోసారి కేటీఆర్పై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఉత్తర్వుల్లో పేర్కొంది. సురేఖతో పాటు ఆమెకు సంబంధించిన వారు, అనుచరులు కూడా ఇకపై ఈ విషయమై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ ఉదంతానికి సంబంధించి ఆమె చేసిన వ్యాఖ్యలను ప్రజా వీక్షక సా?ధనాల్లో నుంచి తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. యూట్యూబ్తో పాటు ఫేస్బుక్, గూగుల్, మెటా తదితర అన్ని సోషల్మీడియా వేదికల నుంచి సురేఖ మాట్లాడిన వీడియోలు, వార్తలు తొలగించాలని ఆ సంస్థలకు ఉత్తర్వులిచ్చింది.

# నరకంలా ఉంది.. ఆ ఫుడ్ తినలేక పోయా.. మనిషి అనేవాడు జైలుకు పోవద్దు: జానీ

**హైదరాబాద్, అక్టోబరు 25:** లైంగిక వేధింపుల కేసులో జైలుకు వెళ్లిన కొరియోగ్రాఫర్, జనసేన నేత జానీ.. తెలంగాణ హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో అక్టోబర్ 25న జైలు నుండి విడుదల అయ్యారు. జ్యుడిషియల్ రిమాండ్?లో భాగంగా 36 రోజుల పాటు జైలులో ఉన్న జానీ.. బయటకు వచ్చిన అనంతరం జైలు జీవితంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇంకా జైల్లో ఉన్నట్టే ఉంది. ఆ ఫుడ్ తినలేక పోయా. మనిషి అనేవాడు జైలుకు పోవద్దు. బయటికంటే జైల్లో నరకం ఉంటది. ఇలా ఎలా జరిగిందో ఇప్పటికీ అర్థం అవ్వట్లేదు. ఇంకో రెండు రోజులు గడిస్తే సాధారణ స్థితికి వస్తా. రెండు రోజుల వరకు ఎవరితో మాట్లాడను. మీడియా ముందుకు ఇప్పట్లో రాను. నిజాం పేట్?లో ఉన్న సుమలత వాళ్ల ఇంటికి వెళ్లి రెస్ట్ తీసుకుంటూ. అన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తా" అని అన్నారు. కాగా, లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన ప్రముఖ కొరియోగ్రాఫర్, జనసేన నేత జానీ జైలు నుండి విడుదల అయ్యారు. జ్యుడిషియల్ రిమాండ్?లో భాగంగా చంచల్ గూడ జైల్లో ఉన్న జానీకి తెలంగాణ హైకోర్టు 2024, అక్టోబర్ 24న బెయిల్ మంజూరు చేసింది. కోర్టు బెయిల్ ఇవ్వడంతో 2024, అక్టోబర్ 25న జానీ చంచల్ గూడ జైలు నుండి రిలీజ్ అయ్యారు.

# 9 గంటల పాటు విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయానికి పిలిపించి సుదీర్ఘంగా విచారించింది. విచారణలో భూదాన్ భూముల బదలాయింపు కేసులో రెండు కొత్త పేర్లు తెరపైకి వచ్చాయి. అందులో ఒకరు ఉన్నతాధికారిగా రిటైర్ అయిన ఐఏఎస్ కాగా, మరొకరు ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా ఉన్నారు. దాంతో కేసు ఎప్పుడు ఏ మలుపు తీసుకుంటుందోననే ఆసక్తి నెలకొంది. అమోయ్ కుమార్ను శుక్రవారం ఉదయం 8.30 నుంచి సాయత్రం 5.30 గంటల వరకు విచారించిన ఈడీ అధికారులు ఆయన స్టేట్మెంట్ రికార్డు చేశారు. కొన్ని ప్రశ్నలకు అమోయ్ నుంచి సరైన సమాధానాలు రాలేదని, కొన్నింటికి తెలియదని, మరి కొన్నింటికి గుర్తులేదని చెప్పినట్లు సమాచారం. రూ.వందల కోట్లు విలువైన భూదాన్ భూములు ఎవరి ప్రమేయంతో, ప్రోద్భలంతో బదలాయించాల్సి వచ్చిందనే అంశంపైనే ఈడీ ప్రధానంగా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. అమోయ్ను మధ్యలో పాత రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్కు తీసుకెళ్లి,నిమిషాల వ్యవధిలోనే తిరిగి ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. అవసరమైతే మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని చెప్పి పంపించారు. ఇప్పటి వరకు లభించిన సమాచారం, వివరాల ఆధారంగా ఈ కేసులో ఈడీ మరికొందరికి నోటీసులు పంపించేందుకు రంగం సిద్ధం చేసింది.

**తహసీల్దార్ జ్యోతి ఇచ్చిన వివరాలతో ప్రశ్నలు**

మహేశ్వరం పోలీసలు గత ఏడాది మార్చిలో నమోదు చేసిన కేసు ఆధారంగా మనీ లాండరింగ్ కోణంలో ఈడీ విచారణ చేపట్టింది. ఎఫ్ఐఆర్ నెం.83/2023లో మహేశ్వరం తహసీల్దార్ జ్యోతితో పాటు మరికొందరిపై పోలీసలు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. వాటి ఆధారంగా మనీలాండరింగ్ కేసు నమోదు చేసిన ఈడీ జ్యోతితో పాటు మరికొందరిని పిలిపించి ప్రశ్నించింది. వారు చెప్పిన అంశాల ఆధారంగా ప్రత్యేక ప్రశ్నావళి రూపొందించి,అమోయ్ను ప్రశ్నించి, సమాధానాలు రాబట్టారు. గతంలో జ్యోతి చెప్పిన అంశాలు, ఇప్పుడు అమోయ్ ఇచ్చిన సమాచారాన్ని విశ్లేషిస్తున్నారు. అమోయ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా ఉన్న సమయంలో వేర్వేరు ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో జరిగిన భూ లావాదేవీలపై ఈడీ ఆరా తీస్తోంది. ఇప్పటికే విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రమేయంపై కొంత స్పష్టత వచ్చినట్లు తెలిసింది. సీనియర్ ఐఏఎస్ ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది.

# తుస్సు బాంబులు నన్నేం చేస్తయ్!

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25:** చావుకు తెగించి తెలంగాణ ఉద్యమంలో కొట్లాడామని, కాంగ్రెస్ నాయకుల పిచ్చిపిచ్చి డైలాగులకు భయపడబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చి చెప్పారు. ఒరిజినల్ బాంబులకే భయపడలేదని, గీ సుతిలీ బాంబులు, లక్ష్మీబాంబులు, తుస్సు బాంబులకు భయపడబోమని స్పష్టం చేశారు. ఏదో అడ్డమైన కేసుపెట్టి జైలుకు పంపుతానంటే పంపుకోవచ్చని పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) బహిరంగ విచారణలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్కు బయలుదేరుతూ విలేకరులతో మాట్లాడారు. దీపావళిలోగా బాంబు పేలుతుందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బాంబు అంటే ఆయన మీద జరిగిన ఈడీ రైడ్ మీద ఏమన్నా చెబుతాడేమో? ఈడీ దాడుల్లో ఎన్ని నోట్ల కట్టలు దొరికినయన్నది చెబుతాడో? బీజేపోళ్లను ఎట్ల ప్రసన్నం చేసుకుని సంధికుదుర్చుకున్నది, ఎట్ల బతిమిలాడి కేసు కాకుండా చూసుకున్నది, అదానీ కాళ్లు ఎట్ల పట్టుకొని కాపాడుకున్నడో చెబుతాడా? లేక అమృత్ స్కీంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బామ్మర్దికిచ్చిన రూ.1137కోట్ల కాంట్రాక్టుపై విచారణకు ఆదేశిస్తారన్న బాంబు పేలుస్తారా? అని ఎద్దేవా చేశారు. దీపావళి కంటే ముందు పొంగులేటి బాంబే పేలేటట్టు ఉన్నదని చమత్కరించారు. ఇసొంటి కొత్త బిచ్చగాళ్లను చాలామందిని చూశామని, రాజశేఖర్రెడ్డి, చంద్రబాబుతోనే కొట్లాడామని, ఈ చిట్టినాయుడు తమకో లెక్కకాదని ఎద్దేవా చేశారు. ఏమి చేసుకుంటావో చేసుకో అంటూ సవాల్ విసిరారు. పొంగులేటి శ్రీనివాస్రెడ్డి బాగోతం, ముఖ్యమంత్రి బామ్మర్ది బాగోతం, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్లో దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్టు రాఘవ కన్స్ట్రక్షన్, మేఘా ఇంజినీరింగ్, రూ.4,500 కోట్లను ఎట్ల పంచుకున్నరో అన్నింటినీ బయట పెడతామని చెప్పారు. అడ్డం పొడువు కేసులు పెట్టి తమను ఇబ్బందులు పెట్టాలనుకుంటే అంతకన్నా ఎక్కువ కొట్లాడుతామని చెప్పారు. చావుకైనా తెగించి కొట్లాడుతం తప్ప పిచ్చిపిచ్చి మాటలకు భయపడేది లేదని తేల్చి చెప్పారు.

## ఇంతకంటే సిగ్గుచేటు ఉంటుందా?

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదంటున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్కుమార్పై కేటీఆర్ మండిపడ్డారు. ఒక పార్టీకి రాజీనామా చేయకుండా ఇంకో పార్టీలో చేరితే, ఒకరికి విడాకులు ఇవ్వకుండా ఇంకొకరిని చేసుకుంటే దానిని వ్యభిచారమే అంటారని ధ్వజమెత్తారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా (BOB) ఆకర్షణీయమైన అర్ధ సంవత్సర ఆర్థిక ఫలితాలు

హిమాయత్ నగర్ : అక్టోబర్ 25 ( వాయిస్ టుడే ) భారతదేశంలో అతి పెద్దదైన బ్యాంక్ ఆఫ్ బరోడా 30 సెప్టెంబర్ 2024 అర్ధ సంవత్సరానికి గాను మెరుగైన ఆర్థిక ఫలితాలను సాధించింది. ఈ మేరకు హిమాయత్ నగర్ లొ బ్యాంక్ ఆఫ్ బరోడాలో చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ మనోజ్ చయాని ఫలితాలను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండవ క్వార్టర్ ఫలితాల్లో 23.2% నిగర లాభం సాధించి 1,162 కోట్లకు చేరిందని తెలిపారు.నికర వడ్డీ ఆదాయం 3.10% పెరిగిందని వివరించారు. నిర్వహణ ఆదాయం 12% పెరిగి 16,800 కోట్లకు చేరుకోగా నిర్వహణ లాభం 18.2% పెరిగి 947 కోట్లకు చేరుకుందనితెలిపారు. బ్యాంక్ ఆర్థిక వృద్ధిని సాధించడం ఆనందకరమన్నారు.భారతదేశంలో 8343 బ్రాంచ్ లతో 10,360 ఏటీఎం సెంటర్లతో బ్యాంక్ ఆఫ్ బరోడా విరాజిల్లుతుందన్నారు.17 విదేశాల్లో 84 బ్రాంచ్ లు కలిగి ఉందని చీఫ్ ఫైనాన్సర్ ఆఫీసర్ మనోజ్ చయాని తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో అర్ధరాత్రి వేళ పనుల పర్యవేక్షణ

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ప్రజల ప్రశంసలు



శేరిలింగంపల్లిబీ అక్టోబర్ 25(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో మెయిన్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న డివైడరు ఆర్ సీసీ గ్రిల్స్ తో నిర్మిస్తున్న డివైడర్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అర్ధరాత్రి జరుగుతున్న ఆర్ సిసి రోడ్డు పనులను అకస్మాత్తుగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీతో పాటు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, జి. ప్రసాద్, మాధవ్ నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, కాంట్రాక్టర్ శ్రీనివాస్, పాల్గొన్నారు ఎమ్మెల్యే సుమారు రెండు గంటలు రోడ్డుపైనే పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి ప్రజా అవసరాల కొరకు పనిచేసే ఎమ్మెల్యేకి పురందరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కవి రచయిత కళాశాల ప్రొఫెసర్‌కు ఘన సన్మానం



ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 25 (వాయిస్ టుడే) డాక్టర్ చింతల రాకేశ్ భవానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం సిబ్బందిచే ఘన సన్మానం. 2024 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్ఠాత్మక "రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారం" ను పొందిన కవి, రచయిత, గాయకులు, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు రంగారెడ్డి జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవానిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ... డాక్టర్ చింతల రాకేశ్ భవాని సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో విశేషమైన కృషి చేస్తూ రాణిస్తున్నారని అధ్యాపకునిగా ఆయన చేసిన పలు సేవలను కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ డా.సురేశ్ మాట్లాడుతూ... కళాశాల విద్యాశాఖ కేటాయించిన అన్ని బాధ్యతలను డా.రాకేశ్ సమర్థవంతంగా నిర్వహించారన్నారు.

జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కడెం సోమన్న మాట్లాడుతూ... డా.రాకేశ్ భవాని కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించారనీ తెలియజేస్తూ నేటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ రమేశ్ మరియు ప్రెసిడెంట్ డా.మాధావిలు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కళాశాలకు ఉత్తమ అధ్యాపక పురస్కారం రావడం కళాశాలకు గర్వకారణం అన్నారు . విద్యార్థులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డా.రాకేశ్ భవానిగారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ... ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. తన తండ్రి కీ.శే. ప్రొఫెసర్ చింతల యాదయ్య పేరిట ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహకాలను ఇస్తానన్నారు. కళాశాల తనకు అనేక అవకాశాలను కల్పించిందని తప్పకుండా కళాశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు.




## బోడుప్పల్ పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..!

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ అజయ్ యాదవ్, కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి,సింగిరెడ్డి పద్మారెడ్డి.

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 25 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5,17వ డివిజన్ల లో డ్రైనేజీ ,సి. సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు 17వ డివిజన్ కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి,5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, డివిజన్ నాయకులు పన్నాల బుచ్చి రెడ్డి, మధుకర్ రెడ్డి, ఇంద్రారెడ్డి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మధుసూదన్



**గాంధీ దావఖానలో చికిత్స పొందుతున్న వ్యక్తి**

**చౌదరిపల్లి గ్రామ కార్యదర్శి నిర్వాకం వల్లే**

**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శి**

**కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 25 (వాయిస్ టుడే) పంచాయతీ కార్యదర్శి చుట్టూ ఆరు నెలలుగా తిరిగిన, ధ్రువీకరణ పత్రం ఇవ్వక పోవడంతో మనస్థాపానికి గురైన వ్యక్తి మధుసూదన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, చౌదరిపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఆస్తి దృవీకరణ పత్రం కోసమని పంచాయతీ కార్యాలయం చుట్టూ ఆరు నెలలుగా తిరిగిన, కార్యదర్శి ధ్రువీకరణ పత్రం ఇవ్వక పోవడంతో మనస్థాపానికి గురైన వ్యక్తి మధుసూదన్(36) గురువారం ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగిందన్నారు. బాధితుడు మధుసూదన్ నగరంలోని గాంధీ దవఖానాలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. గోదాసు రాములు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ ఆరేడు నెలలుగా తిరిగిన, తమ ఇంటి అనుమతులు ఇవ్వడం లేదంటూ మరో బాధితుడు రాములు వాపోయాడు.

గ్రామ కార్యదర్శి జోత్స్న, కారోబార్ లింగం వీరిద్దరూ కలిసి గ్రామపంచాయతీలో అవినీతికి పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. మధుసూదన్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన గ్రామపంచాయతీ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆమెను విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం డిఎల్పిఓ... విచారణ నిమ్మితం చౌదర్ పల్లి గ్రామ పంచాయతీలో వివరాలు సేకరించామని అన్నారు. గ్రామ కార్యదర్శిపై గ్రామస్తులు చేసిన ఆరోపణలపై, మధుసూదన్ ఆత్మహత్యాయత్నానికి గల కారణాల గురించి పూర్తి విచారణ చేపట్టామని తెలిపారు. పూర్తి ఆధారాలతో రంగారెడ్డి జిల్లా పంచాయితీ అధికారికి సమర్పిస్తామని డిఎల్పిఓ అన్నారు. కార్యదర్శి జోత్స్న... నాపైన వచ్చిన ఆరోపణలను అవాస్తవమని అన్నారు. పూర్తి ఆధారాలతో నాపై ఉన్నత అధికారులకు అన్ని వివరాలు సమర్పిస్తానని తెలిపారు.



ప్రతిష్టాత్మక వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ (ఓయు ) నూతన వీసీగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎం.కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో పాటు మల్కాజ్ గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,గంధం నాగేశ్వర్ రావు, సాయి జెన్ శేఖర్, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (APTA) ప్రతినిధులు తమ ఆధ్వర్యంలో జనవరి 4,5వ తేదీలలో హైదరాబాద్ నగరంలో జరిగే సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు. ఎంపీ రవిచంద్రను సదస్సు కన్వీనర్ సాగర్ లగిశెట్టి ఆధ్వర్యాన అసోసియేషన్ ప్రతినిధులు వినయ్ వెలివెల,రాజేష్ తంగెళ్లమూడి,దొరరాజు, హరీష్ ముమ్మారెడ్డిలు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛమిచ్చి ఆహ్వానపత్రికను అందజేశారు. హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో జరిగే ఈ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్ కు మన దేశంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా,కెనడా తదితర దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు సుమారు 3,000మంది హాజరవుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మీసాల చంద్రయ్య, సుంకర బాలకిషన్, ఆకుల రజిత్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన బీసీ ప్రముఖులు



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీసీ ప్రముఖులు శాలువాతో సత్కరించారు. సామాజిక తెలంగాణ ఫ్రంట్ ఛైర్మన్ వెన్నపూజ పరుశురాజ్, బీఆర్ఎస్ నాయకురాళ్లు ఏటిగడ్డ అరుణ,డీ.రాజ్యలక్ష్మీ,ఇసుక లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏస్.దామోదర్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం కే.రాజకుమార్ తదితరులు శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు




## జాపాలలో 28 ఎల్ఈడి వీధి దీపాలను అందించిన ఎంపీ చామల


ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 25 (వాయిస్ టుడే) భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, 28 ఎల్ఈడీ వీధి దీపాలను జాపాల గ్రామానికి అందజేశారు, శుక్రవారం మంచాల మండలం, జాపాల గ్రామపంచాయతీకి ఎంపీ నిధులతో అందించిన 28 వీధి దీపాలను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సొప్పరి దశరథ ముదిరాజు ఆధ్వర్యంలో పంచాయతీ వీధుల్లోని స్తంభాలకు బిగించే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు దశరథ మాట్లాడుతూ... జాపాల గ్రామానికి ఎల్ఈడి దీపాలను అడిగిన వెంటనే మంజూరు చేయించినందుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి జాపాల గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి సహకారంతో దశలవారీగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, ఓరుగంటి మహేష్ గౌడ్, మాదరమోని వెంకటేష్ ముదిరాజ్, మంథని మల్లేష్ యాదవ్, గ్రామపంచాయతీ సిబ్బంది జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## పెత్తుల గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు

### యువత ప్రతిభ కనబరచాలి: జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 25 (వాయిస్ టుడే) శుక్రవారం తులేకలాన్ (పెత్తుల) గ్రామానికి చెందిన యువజన నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అలగంటి మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ (పెత్తుల) గ్రామానికి చెందిన యువత మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెండ్ కోడూరి రమేష్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అలగంటి మధుసూదన్ రెడ్డిని కలసి గ్రామంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాదుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.... యువత కోసం పెత్తుల్లలో గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో యువతకు జ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు ఎన్నో ఉంటాయని, వాటిని చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని యువత రాష్ట్ర దేశ అభివృద్ధికి దోహదపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రములో ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షలు సత్తు శేషాంక్ రెడ్డి, కోడూరి పండు, దోమ సుదర్శన్ రెడ్డి, సత్తు నారన్ రెడ్డి, బోడ మహేందర్, బోడా విజయ్, మనోహర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రభు, జక్కుల మల్లేష్, కోడూరి విరేష్, శంకర్, రాజు, వెంకటేష్, మహేష్, సాయి, మహేష్, మల్లేష్, శివ, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీశాంత్, బుగ్గారములు, యాదయ్య, అంజయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మాజీ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 25 (వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి జన్మదిన సందర్భంగా, శుక్రవారం ఆయన నివాసంలో కలిసిన రాయపోలు గ్రామ మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చెరుకూరి రవీందర్, చిలకల బుగ్గ రాములు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలి

**జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ బెడ్ షీట్స్ పంపిణీ.**

**మేయర్ అమర్ సింగ్**

**స్థానిక కార్పొరేటర్ అనంత్ రెడ్డి**





వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 25 మేడిపల్లి : పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల లో ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ అమర్ సింగ్, గురుకుల పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ ,బెడ్ షీట్స్ మరియు ఇతర వస్తువులను 24 వ డివిజన్ కార్పొరేటర్ అనంత్ రెడ్డి మరియు ఉపాధ్యాయుల తో కలసి పంపిణీ చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల నరసింహారెడ్డి, సుక్క జయేందర్, నాగరాజు, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరుల పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 26 అక్టోబరు 2024



## ఎంపీ వద్దిరాజు బొగ్గు,గనుల శాఖ సంప్రదింపుల సంఘం సభ్యులుగా నియమాకం

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బొగ్గు, గనుల శాఖ సంప్రదింపుల సంఘం సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సంఘానికి ఛైర్మన్ గా బొగ్గు,గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి వ్యవహరిస్తారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఎంపీ రవిచంద్ర పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందే.



## దయార్ గూడ బస్తీలో స్మశానవాటిక స్థలాన్ని కబ్జా దారులు నుండి రక్షించాలి

### ఎమ్మెల్యే కృష్ణారావు బస్తీ వాసుల మొర...

కూకట్‌పల్లి, అక్టోబర్ 25(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ పాత కోర్టు భవనం ఎదురుగా ఉన్న స్మశానవాటిక స్థలాన్ని ఇటీవల కొందరు వ్యక్తులు తప్పుడు సర్వే నంబర్లతో కబ్జా చేస్తున్నట్లు దయర్ గూడ స్థానిక బస్తీ వాసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో శుక్రవారం స్థానికులు బస్తీవాసులతో కలిసి స్మశానవాటికను పరిశీలించారు. డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 200 లులో సుమారు ఐదు ఎకరాలకు పైగా భూమిని స్మశాన వాటిక కోసం వదలటం జరిగిందని తెలిపారు. ఇందుకు అధారంగా రెవెన్యూ రికార్డులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు శ్మశాన వాటిక అధీనంలో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటని, కబ్జాదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ, రెవెన్యూ, పోలీసు అధికారులు ఈ విషయమై తగిన విచారణ చేసి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశాంత్ నగర్ ప్రాంతంలో నాలాలు స్మశాన వాటికలను కబ్జా చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



## మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లిబీ అక్టోబర్ 25(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అల్లాపూర్ డివిజన్ సఫదర్ నగర్ లో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ శుభ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మూడువేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, మొయిజుద్దీన్, విటల్ రెడ్డి, కనకయ్య, సయ్యద్ ఐజాజ్, మస్తాన్ రెడ్డి, నజీర్, ఇర్ఫాన్, శివ చౌదరి, సంతోష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిని విస్తరించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలి

### యువజన కాంగ్రెస్ నేత జిట్ట సునీల్ కుమార్ యాదవ్



కూకట్‌పల్లి, అక్టోబర్ 25(వాయిస్ టుడే) గ్రేటర్ హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గం జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ కమిషనర్ రమేష్ ను శుక్రవారం మర్యాదగా పూర్వకంగా కలిసి యువజన కాంగ్రెస్ నేత జిట్ట సునీల్ కుమార్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ ప్రగతి నగర్ వసుంధర ఆసుపత్రికి వెళ్లే దారిలో తరచుగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని దీంతో ఆయా రహదారిలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆగ్రహిస్తున్నారు. ప్రధానంగా ప్రగతి నగర్ పరిధిలోని వసుంధర ఆసుపత్రి ప్రాంతంలో ఉన్న నాలా విస్తరించకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాలా తోపాటు రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేయాలని, అదేవిధంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిట్ట సునీల్ కుమార్ యాదవ్. కోరారు.

# విద్యార్థులకు అండగా రాష్ట యువజన కాంగ్రెస్ నాయకుడు జిట్టా సునీల్ యాదవ్



కూకట్ పల్లిబీ అక్టోబర్ 25(వాయిస్ టుడే) నగరంలోని ఏఐఎంఎంఎస్ అమ్రిత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ మెడికల్ సైన్సెస్) కళశాల విద్యార్థులు ఓకేషనల్ కోర్సులో భాగంగా పారామెడికల్ విభాగంలో ఒక్కొక్కరి నుండి విద్యార్థి నుంచి రూ.50వేల నుండి రూ.లక్ష రూపాయల వరకు యాజమాన్యం విద్యార్థుల వద్ద నుండి తీసుకుందని, కానీ విద్యార్థులు తీసుకున్న కోర్స్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో వర్తించదని తెలుసుకోని విద్యార్థులు ఆందోళ్లన చెందుతున్నారని సునీల్ యాదవ్ విద్యార్డులు మద్దతుగా పోలీస్ స్టేషన్ లో యాజమాన్యంపై కేసు నమోదు చేయించారు. ఈ మేరకు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని యాజమాన్యం వారిని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్ ఇపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని జిట్టా సునీల్ కుమార్ యాదవ్ తెలిపారు.

## గ్రూప్-1 పరీక్షలో నకలు కొడుతూ పట్టుబడ్డ మహిళా అభ్యర్థి

### చీరకొంగులో చీటీలు .. పట్టుకున్న ఇన్విజిలేటర్

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 25 (వాయిస్ టుడే) గ్రూప్-1 పరీక్షలో ఓ మహిళా అభ్యర్థి కాపీ కొడుతూ పట్టుబడింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ వన్ పరీక్షలలో మహబూబ్ నగర్ జిల్లా ఖానాపూర్ కు చెందిన మహిళ, రంగారెడ్డి జిల్లాలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్షకు హాజరైంది. ఈ క్రమంలోనే చీరకొంగులో చీటీలు పెట్టుకొచ్చి, కాపీయింగ్ కొడుతుండగా ఇన్విజిలేటర్ గుర్తించారు. ఆయన పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 25(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పూజలందుకుంటున్న పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు.ఈ మేరు కాలనీ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, పి.మహేష్, కె.నాగయ్య గౌడ్, సౌందర్య, వాలి నాగేశ్వరరావు, మహేష్, నాగేష్, మధూమ్, కృష్ణ, గోపిచారి, రాజు, బాలు, శ్రీను, తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలకు గ్యాస్ సిలెండర్ అందజేత

జమ్మికుంట అక్టోబర్ 25 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి జిల్లా అధికారుల సూచన మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులకు సిలిండర్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యార్థులు, మధ్యాహ్నం భోజనం వేళలో ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించి వారికి గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణంతో పాటు మంచి విద్యను కూడా అందించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంతోపాటు మంచి విద్యను కూడా అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.శుక్రవారం రోజు మోటకొండూర్ లోని మహాత్మా జ్యోతిభా పూలే బి. సి రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతి సదుపాయాలు, విద్యా బోధన, మెనూ తదితర విషయాలను పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.తరగతి గది కి వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థుల చదువు తీరును పర్యవేక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. వంటగదిని తనిఖీ చేసి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వపరంగా వారికి అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి సదుపాయాల పరిశీలించడం జరిగింది. స్టోర్ రూమ్ లోని ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అత్యవసర వస్తువుల స్టాక్ రిజిస్టర్ను పరిశీలించడం జరిగింది. మౌలిక వసతులు పరంగా పాఠశాలలు సముచితమైన స్థాయి కలిగి ఉండాలన్నారు. త్రాగునీరు పారిశుద్ధ్య పనులు వంటి మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం లో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత శాతం పొందినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయా నిర్మాణానికి యాభై వేల రూపాయల చందా చేపూరి శ్రీను అందజేత



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 25: బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం కొరకు తడగొండ గ్రామస్థుడు చేపూరి శ్రీను తండ్రి గంగయ్య ఆలయ రంగుల గూర్చి యాభై వేల రూపాయలు చందా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా గ్రామ దేవత పోచమ్మ ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని తడగొండ పోచమ్మ పునర్నిర్మాణ ఆలయ నిర్మాణ కమిటీ కోరుచున్నరు.

# నవభారత్ యూత్ అసోసియేషన్ అద్వర్యములొ 70 మంది విద్యార్థులకు షూ పంపిణీ

### యాదాద్రి భువనగిరిజిల్లా కలెక్టర్ శ్రహనుమంత్ కే. జెండగే



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెం.3 భువనగిరి నందు నవభారత్ యూత్ అసోసియేషన్ అద్వర్యములొ 70 మంది విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది.

ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్రహనుమంత్ కే. జెండగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తెలంగాణా ప్రభుత్వము ద్వారా యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ అందించటము జరిగిందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించుటకు ప్రభుత్వము కృషి చేస్తున్నదని, విద్యార్థులకు షూ పంపిణి చేస్తున్న నవ భారత్ యూత్ అసోసియేషన్ వారికి అభినందనలు, ఇలాంటి కార్యక్రమములు చేయుటకు యువతను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమమునకు హాజరయినామన్నారు. యాదాద్రి జిల్లాలో 270 మంది ఉపాధ్యాయులకు కొత్తగా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వడము జరిగిందన్నారు. ప్రభుత్వము మంచి విద్య గురించి ప్రాదాన్యత ఇస్తున్నది. రాజ పేట మండలము లో ప్రభుత్వ పాఠశాల సందర్శించినప్పుడు ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలకు 5 మంది విద్యార్తులము మారినామని తెలిపసినప్పుడు ఆనందము కలిగిందన్నారు. మీ పాఠశాలలో సానిటేషన్ మంచిగా చూసుకోవాలి మంచిగా చదివి ఉన్నత స్థానము చేరుకోవాలన్నారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రములొ టి.నాగిరెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దనంజనేయులు, యూత్ %ఢ% స్పోర్ట్స్ అదికారి, ఊదరి లక్మి, వార్డు కౌన్సిలర్ , నాగవర్దన్ రేడ్డి యం.ఐ.ఓ, భాస్కర్ ప్రదానోపాధ్యాయులు, గంగ లక్మి ఏ.ఏ.పీ.సి చైర్మన్ , కరణ్ నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, రమణ ఎపియం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శుక్రవారం సభను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ పమేలా సత్పతి

హుజురాబాద్ అక్టోబర్ 25 (వాయిస్ టుడే):పోషకాహార లోపం బారిన పడకుండా మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే మూడు నెలల కిందట శుక్రవారం సభ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరైమాట్లాడారు.అంగన్ వాడీ కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభకు మహిళలు తప్పనిసరిగా రావాలన్నారు. దీంతో పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు మొదట తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు.ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని.. మహిళలందరూ మూడు నెలలకోసారి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇవే పరీక్షలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయించుకుంటే సుమారు రూ. 40 వేలకు పైన అవుతాయన్నారు.మనకు వచ్చే వ్యాధులను ముందే గుర్తించి జాగ్రత్త పడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్ళుగా అప్ గ్రేడ్ చేసి టీచర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులను కేంద్రాలకు విధిగా పంపించాలని తల్లులకు సూచించారు. భ్రూణ హత్యలు పాపమని.. కడుపులో ఉన్న బిడ్డ ఆడపిల్ల అని తెలిస్తే బయటి ప్రపంచం చూడనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్ల అయినా మగపిల్లాడు అయినా ఒకేలా చూడాలన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉండి విద్యావంతురాలైతే కుటుంబం బాగుంటుందని.. కుటుంబం బాగుంటేనే ఊరు.. తద్వారా సమాజం బాగుపడుతుందన్నారు.మహిళలు తప్పనిసరిగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు, డీఎంహెచ్ఓ సుజాత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ కనుకయ్య, అంగన్ వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యాక్ ఫౌండేషన్ ద్వారా పేద బిజెపి కార్యకర్తకు ఆర్థిక సాయం



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 25: వరంగల్ నగరం లోని చార్ బౌలీలో నివసిస్తున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్త గంజి శ్రీధర్ గత నెల రైలు ప్రమాదంలో గాయపడి కాలు విరగడం తో దానికి శస్త్ర చికిత్స జరిగింది. నిరుపేద అయిన గంజి శ్రీధర్ కు మందులకు, కుటుంబనికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని విషయం తెలుసుకొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం ను అతని ఇంటికి వెళ్లి శుక్రవారం నాడు అందించడం జరిగింది. వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు ఏడువందల పై చిలుకు కుటుంబాలకు నెలకు పది కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగింది. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలను వ్యాక్ ఫౌండెషన్ ద్వారా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవింద సింగ్, 26, వ డివిజన్ అధ్యక్షుడు అకినసాగర్, 99,వ బూతు అధ్యక్షుడు రామ నాగార్జున, 136వ బూత్ అధ్యక్షుడు వంగ సంతోష్, బిజెపి కార్యకర్తలు సాయి, గోపు రాజేష్ ,యువమోర్చా డివిజన్ అధ్యక్షులు పవన్ లడ్డు, గంజి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ సీఈఓ కి వినతి పత్రం అందజేసిన రవీందర్ ర్యాడ



రాబోయే కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కు సంబంధించి ఓట్ల నమోదు కార్యక్రమం జరుగుతున్న సంగతి తెలిసిందే.సెప్టెంబర్ 30 న మొదలైన ఈ కార్యక్రమం నవంబర్ 6 వ తేదిన ముగియనుంది.కేవలం నెలరోజుల వ్యవధి ఉండటం ,క్షేత్ర స్థాయిలో ప్రచారం కావడానికి సమయం లేకపోవడంతో తక్కువ రిజిస్ట్రేషన్లు జరిగాయి.ఇదిలా ఉంటే గత ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్లు ఈసారి కూడా కొత్తగా అందరిలాగా నమోదు చేసుకోవాలి అనే నియమం వల్ల చాలా మంది పాత గ్రాడ్యుయేట్లు ఈసారి తమ ఓటును నమోదు చేసుకోవడానికి విముఖత చూపుతున్నారు.ఇలాంటి సమస్యలని గమనించిన సామాజిక కార్యకర్త,సాఫ్ట్వేర్ ఉద్యోగి రవీందర్ ర్యాడ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈఓ సుదర్శన్ రెడ్డిని కలిసి పాత గ్రాడ్యుయేట్ ఓటర్ల ఓట్లను అలాగే ఉంచి వారికి కొత్తగా ఓటు నమోదు ను ప్రక్రియ అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చాడు.దీంతో పాటు ఓటు నమోదు గడువును పొడిగించాలని కోరారు.





# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**డిసెంబర్ 9వ తేది లోపు 42 లక్షల మంది రైతులకు పంట రుణాలు మాఫీ**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కడియం**

ఉమ్మడి వరంగల్ జిల్లా, అక్టోబర్ 25 (వాయిస్ టుడే): రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని లింగాల ఘనపూర్ మండలం గుమ్మడవెల్లి, స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఇబ్బందు లు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ వర్తించని రైతులకు తాను బాధ్యత తీసుకొని రుణమాఫీ జరిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500 బోనస్ గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. అందుకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అప్పులు తీసుకొచ్చి మరీ రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. డిసెంబర్ 9వ తేది లోపు మొత్తం 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్, వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కడియం**

లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్ మరియు బాత్రూంలను, తరగతి గదులు ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సురక్షిత మంచి నీళ్ళు వస్తున్నాయా అని వారిని అడగ్గా వస్తున్నాయని బదులిచ్చారు. మీరు బాగా చదువుకోవాలని విద్యార్థినులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి భరోసా కల్పించారు. కూరగాయలు, పప్పులు, బియ్యం శుభ్రంగా ఉంచాలని మన ఇంట్లో పిల్లలను ఎలాగైతే శ్రద్ధగా చూసుకుంటామో ఇక్కడ ఉన్న పిల్లలను కూడా మీ పిల్లలుగా భావించి అంతే జాగ్రత్తగా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం శుచి అయిన పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కాలం పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్య, వసతి, పౌష్టిక ఆహారం అందిస్తోందని, విద్యార్థినిల విద్యా ఆరోగ్యం పట్ల రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు కీలకం

**జిల్లా ఖ్యాతి మరింత పెంచేలా ప్రతిభ కనపరచాలి**

**ప్రతిభవంతులకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి**

**-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ, అక్టోబర్ 25 (వాయిస్ టుడే): మనిషి జీవన ఆరోగ్య ప్రమాణంలో శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు కీలకం క్రీడలు కీలకమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని జవహర్ నెహ్రూ స్టేడియంలో స్కూల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో పూర్వ వరంగల్ జిల్లా పాఠశాల అండర్ -19 బాల బాలికల జిల్లా స్థాయి పోటిల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాల్లో ఎంతో ఉత్సహంగా పాల్గొనడానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రతి విద్యార్థి నిర్దేశిత లక్ష్యం ఎంచుకోవాలని అన్నారు. జిల్లా స్థాయి, రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాల్లో మీకు ఉన్న ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. మీ ప్రతిభకు ప్రభుత్వ పరమైన సహాయా సహకారాలు అందించే బాధ్యత నాది అని విద్యార్థులకు ఎమ్మెల్యే నాయిని భరోసా కల్పించారు. ఇటీవలే అంతర్జాతీయ చెస్ చాంపియన్ షిప్ లో దేశ పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన హనుమకొండ యువకుడు అర్జున్ కుమార్ ని ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్లి 25లక్షల రూపాయల ప్రోత్సహకాన్ని ప్రభుత్వం తరపున అందించిన విషయాన్ని ఎమ్మెల్యే క్రీడాకారులకు గుర్తుచేసారు. క్రీడాల ద్వారా మీయొక్క జీవితాల్లో కూడా మార్పు రావాలని విజ్ఞప్తిచేశారు. జిల్లా స్థాయి లో గెలిచి, రాష్ట్ర దేశ స్థాయిలో మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సరదాగా వారితో కాసేపు కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, హనుమకొండ డివైఎస్ఓ అశోక్ కుమార్, హనుమకొండ డిఐఈఓ గోపాల్, వరంగల్ డిఐఈఓ శ్రీధర్ సుమన్, ప్రిన్సిపాల్ శరత్, నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, హనుమకొండ జిల్లా పీఈటి అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఓలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ శ్యామ్ ప్రసాద్, ఎల్.బీ కాలేజీ పీడి ప్రభాకర్, ఏవివి పీడి గోపి, ఉమ్మడి జిల్లా పీఈటి లు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితంగా పూర్తి చేయండి..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**పలు ప్రభుత్వ పాఠశాలల్లో పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 25 జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం నాడు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఉర్దూ, తెలుగు మీడియం పాఠశాలల ను, కట్యాల జెడ్పి పీఎస్ పాఠశాలను సంగేమ్ మండలంలోని కొత్తగూడెం, కాపుల కనపర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల గుర్తించి చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యత తో చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 645 అభివృద్ధి పనులను గుర్తించి మంజూరు చేయగా అందులో సుమారు 400 పనులను పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తయిన పనులకు బిల్లుల చెల్లింపు నిమిత్తం చిత్రాలతో సహా సంబంధిత ఇంజనీర్ తో ధ్రువీకరించి పంపాలన్నారు. ఈ సందర్భంగా కాపుల కనపర్తి పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందియాలని, మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సరిపోకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయునికి షో కాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించాలని, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ బ్లాక్ ను వెంటనే మరమ్మతులు చేపట్టి ఉపయోగంలోకి తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య సేవలో ఆశాలది ప్రత్యేక స్థానం: ఎమ్మెల్యే నాయిని

### ఆశా వర్కర్ల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా



హనుమకొండ, అక్టోబర్ 25 (వాయిస్ టుడే): ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని కోవిడ్ సమయంలో ఏఎన్ఎంలు, ఆశాలు అందించిన సేవలు మరువలేనివని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఐఎంఏ హాల్ వరంగల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆశా కార్యకర్తలకు రిజిస్టర్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశాలు పని ఒత్తిడిని ప్రభుత్వం గుర్తించిందని ప్రజా ఆరోగ్యం కోసం పనిచేసే వారికి తాము ఎప్పుడు అండగా ఉంటామని ఇంకా బాధ్యతతో సమిష్టిగా పని చేస్తూ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఒక కుటుంబ సంక్షేమ కేంద్ర పరిధిలో 99 మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారని పని భారం ఉన్నప్పటికీ అన్నివేళలా ప్రజలకు అండగా ఉంటున్నారని అభినందించారు. ప్రజా ప్రభుత్వంలో, ప్రజారోగ్యంలో పనిచేసే వారికే ప్రత్యేక గుర్తింపు సముచిత స్థానాన్ని కల్పిస్తామన్నారు. ఎంతో గౌరవం ఉన్న ఏఎన్ఎంలు, ఆశాలు బాధ్యతయుతంగా పనిచేయాలని జీతాలు విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అలాగే ముఖ్యమంత్రి ప్రకటించబోతున్న ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన ఏఎన్ఎంలు, ఆశాలకు అవకాశం కల్పిస్తామని.. ఆశా వర్కర్ల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యేల హామీనిచ్చారు. ఆశావర్కర్ల నాయకురాలు మైముద తమ సమస్యలను, పని భారాన్ని ఎమ్మెల్యే కు వివరించారు. ఈ సందర్భంగా ఆశాలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.లలితాదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డాక్టర్ నాగరాజు, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, పట్టణ ఆరోగ్య కేంద్ర ఆశాలు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ధిక్కార పతాక ప్రజాకవి కలేకూరి ప్రసాద్

### కలేకూరికి ప్రజాసంఘాల నివాళులు

హనుమకొండ, అక్టోబర్ 25(వాయిస్ టుడే): ప్రజాకవి కలేకూరి ప్రసాద్ ఓ ధిక్కార పతాక అని పలు ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ప్రజాకవి, రచయిత కలేకూరి ప్రసాద్ 62 వ జయంతి సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో శుక్రవారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్ లో కలేకూరి ప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ "నా కొసం కన్నీరు కార్చకండి... మీకు చేతనైతే నగరం నడి ఒడ్డున నన్ను ఖననం చేయండ" అని ప్రకటించిన కవి కలేకూరి ప్రసాద్ అని కొనియాడారు. దోపిడి, పీడన అణచివేత లపై తన ద్వారా ఎన్నో పాటలు రాసి ప్రజా చైతన్యానికి తద్వారా సమాజ మార్పు కోసం పాటుపడ్డారన్నారు. భారత నాస్తిక సమాజం జాతీయ నాయకులు జి.డి సారయ్య మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం గొంతు ఎత్తిన కవి ప్రసాద్ అని అన్నారు. కలేకూరి ప్రసాద్ రాసిన కర్మభూమిలో పూసిన ఓ పువ్వా అనే పాట మహిళా లోకాన్ని కదిలించిందన్నారు. బహుజన గాయకులు మచ్చ దేవేందర్ మాట్లాడుతూ మనుధర్మం పై తిరుగుబాటు చేసి మాలాంటి కవులు గాయకులకు కలేకూరి ప్రసాద్ స్ఫూర్తి దయాకమన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్, గాయకులు రామంచ భరత్, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబాషి సంజీవ్, డిబిఎఫ్ నేతలు కొమ్ముల కర్ణాకర్, మేకల అనిత, బ్యాగరి వేణు, పులి నవీన్ లు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

చేవెళ్ల, అక్టోబర్ 25(వాయిస్ టుడే) శంకర్ పల్లి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని సి డి ఎం ఏ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ కార్యక్రమం లో శంకర్ పల్లి మున్సిపల్ కార్మికులు సిఐటియు శంకరపల్లి మండల నాయకులు మల్లేష్, మున్సిపల్ యూనియన్ బిసొల్లా రమేష్, ఉపాధ్యక్షులు కృష్ణ మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

## ఉమ్మడి నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 25: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు ఉన్నత పాఠశాల సుజాతనగర్, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల చుంచుపల్లి, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, చుంచుపల్లి ఉమెన్స్ కా డిగ్రీ ,జూనియర్ కాలేజీలు. రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఏ హెచ్ ఎస్ పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పాల్వంచ సోషల్ వెల్ఫేర్ గురుకులం పాల్వంచ కేజీబీవీ పాల్వంచ లను సందర్శించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలని కోరినారు. తను ఐదున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా చేసిన పనులను నిబద్ధతను ఎమ్మెల్సీ డెవలప్మెంట్ ఫండ్ ఖర్చుల వివరాలను తెలియజేస్తూ విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందాలన్న ,కాపాడాలన్న ప్రశ్నించే తత్వం గల మరియు సిద్ధాంతం పై పనిచేసే వ్యక్తినైన తను మరొకసారి పోటీ చేస్తున్న సందర్భంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయుల, అధ్యాపకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా అధ్యక్షులు బి. కిషోర్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణ జిల్లా కార్యదర్శిలు ఎం. వెంకటేశ్వర్లు బి.బిక్కు ఎం.రాజయ్య ,ఎం. పద్మారాణి డి.తావుర్య ,మండల బాధ్యులు పాషా, యం .రామదాసు రాములు ,శంకర్ ,వరలక్ష్మి, అక్బర్ ,మణిరాం గాంధీ, జానకి పాల్గొన్నారు





# మత్స్యకారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే నాగరాజు

### గౌడన్నలను రక్షించుకుంటాం..

### గీతకార్మికులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ

ఉమ్మడి వరంగల్ జిల్లా, అక్టోబర్ 25 (వాయిస్ టుడే): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యచరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతుందని, దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తుందని, అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేపపిల్లలను పంపించడం జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని కొనారెడ్డి చెరువులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు స్థానిక ముదిరాజ్ లతో అధికారులతో కలిసి సుమారు 1లక్షల 40వేల చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతుందని అన్నారు. ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.

గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదన్నారు. మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో కుంటలలో చేపల పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. చేపల వేటకోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సుధీర్, రవీందర్ జిల్లా మత్య శాఖ అధికారి నాగమణి, చీఫ్ ప్రమోటర్ సోమన్న మత్యశాఖ మండల అధ్యక్షుడు గుడిబోయిన సారంగపాణి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ..**

రాష్ట్రంలో కులవృత్తుల ప్రోత్సాహానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని, కల్లు గీతకార్మికుల రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని శిక్షణ పొందిన కల్లుగీత కార్మికులకు 194 మందికి కాటమయ్య రక్షణ కవచం(భద్రత కిట్) లను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడన్నలకు కుటుంబాలకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

గౌడన్న లకు గత ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా ఉపయోగపడేలా పథకాల రూపొందించలేదని.. నిత్యం గౌడన్నలు సుమారు 15 నుంచి 30 చెట్ల వరకు ఎక్కుతూ తమ జీవనోపాధిని వెల్లదిస్తున్నారన్నారు. కాటమయ్య రక్షక కవచం కిట్ ల వలన కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా కల్లుగీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచం కిట్ లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని.. ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే నాగరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పుష్పలత, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి శంకరయ్య, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, రాష్ట్ర కల్లుగీత కార్మిక అధ్యక్షుడు బొమ్మగాని యాదగిరి గౌడ్, మరియు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, గౌడ కుల సంఘం నాయకులు, గీతా కార్మికులు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై 28న కలెక్టర్ కార్యాలయం ముట్టడి

### రుణమాఫీ, రైతు భరోసాపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

### ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం, జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ తెలిపారు. ఏఐకెఎస్ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో శుక్రవారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు తీసుకున్న పంట రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా సరైన చర్యలు తీసుకోకుండా కాలాయాపన చేస్తోందని ఆరోపించారు. రైతుబంధు స్థానంలో ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ఊసేలేకుండా పోయిందన్నారు. ధరణి సైటులో లోపాలున్నాయని ధరణి రద్దు చేసి కొత్త రెవిన్యూ చట్టం తీసుకువస్తామని చెపుతున్న ప్రభుత్వం నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐకెఎస్ చేపడుతున్న కలెక్టరేట్ ముట్టడికి రైతాంగ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం, సలిగంటి శ్రీనివాస్, గుగులోత్ రామచందర్, నరాటి రమేష్, సపావత్ రవి, యాస రోశయ్య, సీతారామరెడ్డి, పద్ధం విజయలక్ష్మి, పాండవులు బిక్షం, వాడే లక్ష్మి, కోటి నాగేశ్వరరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే: లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సేవాలాల్ సేన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రత్తి పంట కొనుగోలుకు సిసిఐ కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ జిల్లా ఈ జిల్లాలో ఎక్కువగా గిరిజన ప్రజలు నిరక్షరాసులుగా ఉంటారని, వారు కష్టపడి పండించిన పత్తి పంటను గ్రామాల్లో మరి ముఖ్యంగా సుజాతనగర్ మండలం, జూలూరుపాడు మండల కేంద్రాలలో ప్రైవేట్ వ్యక్తులు కౌంటర్లు ఏర్పాటు చేసుకొని అమాయక గిరిజన ప్రజలను మీ పత్తికి ఎక్కువ ధర కల్పిస్తామని నమ్మబలికి వారి కౌంటర్ వద్ద కాటా అయిన తర్వాత పత్తి బాగోలేదు అని ధరను తగ్గిస్తూ గిరిజన రైతును మోసం చేస్తున్న సంబంధిత అధికారులు ప్రైవేట్ వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో వెలసిన పత్తి కౌంటర్లపై చర్యలు తీసుకొని రైతులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ శీను, బోడ గణేష్, బానోతు మంజులాల్ తదితరులు పాల్గొన్నారు.

# గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై చేస్తున్న కృషికిగాను నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ పురస్కారం

### 2024 అందుకున్న బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు )



వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 25: తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా , స్వచ్ఛందంగా , సామాజిక మార్పు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మానవతావాదులను వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారికి , రక్తదానం చేస్తున్న వారికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ , వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి మదర్ థెరిస్సా , సామాజిక అంశాలపై అవగాహన కలుస్తున్న యువకులకు స్వామి వివేకానంద , విద్య అభివృద్ధి కోసం చిన్న పిల్లలను ప్రోత్సహిస్తున్న వారికి డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం , దళిత , గిరిజన చైతన్య పరిచేవారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , అన్నదాతలకు డొక్కా సీతమ్మ , ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణ , కవులకు గుర్రం జాషువా , సంగీత నేపథ్యంలో ఉన్నవారికి లతా మంగేష్కర్ లాంటి భారత దేశ మహానీయుల స్ఫూర్తితో జాతీయ పురస్కారం - 2024 ను ఐ.ఎం.ఎ హాల్ సత్తెనపల్లి , పల్నాడు జిల్లా , అమరావతి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెల్ప్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ , ఫౌండర్ కంచర్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో ఈ పురస్కారం ఇవ్వడం జరిగింది. ఇందులో రక్తదానంపై సేవలందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ( ఏ.ఆర్ ) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా , ఖానాపురం మండలం , రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) ఈ పురస్కారం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కన్నె రాజు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా స్వయంగా నేను 36 సార్లు రక్తదానం చేయడం , తలసేమియా చిన్నారుల కోసం 63 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం , ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,645 మందికి ఉచితంగా రక్తం అందించడం , 5 రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం , దీనితోపాటు అన్నదానం , అవయవదానం , విద్యాదానం , హరితహారం , స్వచ్ఛ - భారత్ , కరోనా ( కోవిడ్ - 19) కష్టకాలంలో ప్లాస్మాదానం ఇలా అనేక సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఈ పురస్కారానికి ఎంపిక చేసి , పురస్కారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సూపర్డెంట్ ఆఫ్ సి.ఎస్.సి కోర్టు హైదరాబాద్ శ్రీమతి పి.వి.పి అంజనీ కుమారి , ఎన్.రామచంద్రరావు , హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ కంచర్ల బుల్లిబాబు , రమ్య , మహాలక్ష్మి గారి చేతుల మీదుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ పురస్కారం - 2024 " ను అందుకోవడం జరిగింది. ఈ పురస్కారాన్ని రక్తదాతలందరికీ అంకితం చేస్తున్నాను. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు , బంధుమిత్రులకు , నా యొక్క గురువులకు , వరంగల్ పోలీస్ శాఖ వారికి , రక్తదాతలకు , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ , నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# అభివృద్ధి ఫలాలు మారుమూల ప్రాంతాలలో ఉన్న నిరుపేద గిరిజనులకు అందేందుకు, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 25: శుక్రవారం నాడు అయన భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, కొత్తగూడెం, భద్రాచలం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్ , ఎస్పీ రోహిత్ రాజ్,అధికారులు ఘన స్వాగతం పలికారు.

రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు.

అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో, ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 481 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, గిరిజన కుటుంబాలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు అలాగే ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలు చాలా బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు, గిరిజన మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శన, వంటకాలలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలు, గిరిజన మహిళల గురించి సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు .దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 90.6% గిరిజన సంక్షేమ శాఖ గిరిజన విద్యార్థులు పదో తరగతిలో 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నదులు, అటవీ సంపద, బిపిఎల్, కె టి పి ఎస్, జెన్కో, భారత్ జల నీటి శుద్ధి కర్మాగారం, సింగరేణి గనులు ఉన్నాయని, నిరుద్యోగులైన అన్ని వర్గాల యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే జీవనోపాధి పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాచలం, పర్ణశాల లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాల పరంగా పర్యాటక శాఖను అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చని, విద్య, ఆరోగ్యం, కల్చరల్ , వ్యవసాయం ఉపాధి అవకాశాలలో జిల్లాకి జిల్లాకి మధ్య పోటీ తత్వం ఉంటే అభివృద్ధి అనేది తప్పనిసరిగా సాధ్యమవుతుందని ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసిస్తున్న మారుమూల ప్రాంత కొండ రెడ్ల గిరిజన విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత గిరిజన రైతులే కాకుండా ఇతర రైతులు కలానుగుణంగా పంటలు పండించుకొని వృద్ధి లోకి రావాలని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్న అధికారులు ముఖ్యంగా గిరిజన గ్రామాలలో కావలసిన మౌలిక సదుపాయాలు విద్యా వైద్యం వ్యవసాయం చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే తప్పనిసరిగా గిరిజనులు అభివృద్ధిలోకి వస్తారని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో వైద్యశాలలు బాగా పనిచేయాలని, మారుమూల ప్రాంతాలలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను సక్రమంగా నడిచే విధంగా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా కావాలని అన్నారు. జిల్లా అభివృద్ధి గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించిన విధానము చాలా బాగుందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం ,నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, గిరిజన సంక్షేమం, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.

వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్ తో పంచుకున్నారు.

డాక్టర్ ప్రభు డేనియల్ రచయిత, సీతా ప్రసాద్ క్లాసికల్ డాన్సర్, వెంకటయ్య ఔషధ మొక్కల పెంపకం, కొండా విజయ్ కుమార్ సినిమా దర్శకుడు, ఎన్ రాజశేఖర్ ఉత్తమ తోట యజమాని, పశు వుల అంజన కుమార్ ఆర్టిస్ట్, ఉయ్కే వెంకటలక్ష్మి శానిటరీ నాప్కిన్ మిల్లెట్ తయారీ తయారీ యజమాని, మోడం వంశీ పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్, ఏ శంకర్ గాయకుడు, వి కొండలరావు గాయకుడు, డాక్టర్ బుచ్చయ్య గాయకుడు,శ్రీ తేజ నేషనల్ అథ్లెటిక్ బ్రౌన్స్ మెడల్, బట్టు శ్వేత వెయిట్ లిఫ్టింగ్, శ్రీరామ్ శెట్టి కాంతారావు పద్య రచయిత, ఆంగోతి శ్రీనివాసరావు పద్య రచయిత, పి రోశయ్య చౌదరి గాయకుడు, వెంగళ భాస్కర్ పాటల రచయిత, బి రిత్విక బ్యాట్మెంటన్ క్రీడాకారిణి, ఎస్ సీత రచయిత కవి, స్నేహ జానపద గాయని, ఎస్ ప్రభాకర చార్యులు రచయిత కవి, కే దుర్గా చారి రచయిత కవి, తురిమెళ్ళ కళ్యాణి రచయిత మరియు కవి, ఎస్ కృష్ణమూర్తి రచయిత, నాగరాజశేఖర్ రచయిత, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కవులు రచయితలు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంకటేష్ శ్యామ్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా అధికారులు ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

### ఎమ్మెల్సీ ప్రొఫెసర్. కోదండరాం



భద్రాచలం, అక్టోబర్ 25 (వాయిస్ టుడే): ప్రజా సమస్యల పరిష్కారమే తెలంగాణ జన సమితి పార్టీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆయన శుక్రవారం భద్రాచలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్ తో, క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వాకర్స్, క్రీడాకారులు ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకొని వచ్చారు. ముఖ్యంగా కాలేజీ గ్రౌండ్ నందు టాయిలెట్స్, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, క్రీడాకారులకు వాకింగ్ ట్రాక్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అథ్లెటిక్స్ కొందరు తాము అనేక పథకాలు సాధిస్తున్నామని, తమకు సరైన అథ్లెటిక్ ట్రాక్ లేకపోవడం వలన గాయాల పాలవుతున్నామని తెలిపారు. ఆ సమస్యను పరిష్కరిస్తే మరెన్నో ఉన్నత పథకాలు సాధించేందుకు వీలవుతుందని కోరారు. సానుకూలంగా సమస్యలు తెలుసుకున్న కోదండరాం పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలేజీ గ్రౌండ్ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే క్రీడా మైదానంలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించి అక్కడ విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా అక్కడ వారికి అందుతున్న సౌకర్యాల గురించి, కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ఆయనకు పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన భద్రాద్రి రామయ్య ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ధ్వజ స్తంభంకు నమస్కరించుకొని అంతరాలయంలోని మూల వరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అర్చకులు ఆయనకు లక్ష్మీ తాయారు అమ్మ వారి సన్నిధిలో వేద ఆశీర్వచనము చేసి స్వామివారి ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధిపై జరుగుతున్న దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి విషయంలో తప్పక ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు.

**- 1969 నాటి ఉద్యమ నేతను పరామర్శించిన ఎమ్మెల్సీ కోదండరాం**

తొలి తరం, మలితరం ఉద్యమ నేత, ప్రిన్సిపల్ తిప్పన సిద్ధులు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ప్రొఫెసర్ కోదండరాం ఆలయ దర్శనం అనంతరం నేరుగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీ జె ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జ్ గోపగాని శంకర్రావు, మల్లెల రామనాథం, భద్రాచలం నియోజకవర్గ కో ఆర్డినేటర్లు పూనెం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు గుప్తా, నాగిరెడ్డి, నబి సాహెబ్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు

## మర్కుక్ పోలీస్ స్టేషన్లో సందర్శించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ బి.అనురాధ

**పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి**

**ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి**

**గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలి**



వాయిస్ టుడే అక్టోబర్ 25 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ బి. అనురాధ, ఇరువురు అధికారులు కలసి మర్కుక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ, రిసెప్షన్, రైటర్ రూమ్, స్టాప్ రూమ్, లాకప్, ఎస్ఐ రూమ్, లౌంజ్ రూమ్, జిమ్ రూమ్, స్టాప్ రెస్ట్ రూమ్, తదితర ప్రదేశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పచ్చదనం పరిశుభ్రతతో ఆహ్లాదకరంగా ఉన్నాయని కొనియాడారు. పోలీస్ కమిషనర్ బి అనురాధ, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరలో అప్పగించాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని ఎస్ఐకి సూచించారు.ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ బి.అనురాధ మాట్లాడుతూ ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్లారిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్,ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, మరియు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్టికల్ గా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో డాటా ను ఏ రోజు కు రోజు అప్డేట్ చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా డిస్పోజల్ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సిఐ సి,మహేందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఇన్స్పెక్టర్ కమలాకర్, రిజర్వ్, ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, మర్కుక్ ఎస్ఐ దామోదర్, సీసీ నితిన్ రెడ్డి, మర్కుక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు వద్ద కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్




వాయిస్ టుడే కామారెడ్డి అక్టోబర్25: జిల్లా కేంద్రంలోని కామారెడ్డి సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో రైస్ మిల్లర్లు వడ్లు కొనుగోలు చేసే విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోమని హెచ్చరించారు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని రాత్రులు ఎండా వాన లెక్కచేయకుండా పాములు తేళ్లతో సహవాసం చేస్తూ ప్రజలకు అన్నం పెడుతున్న రైతుల కష్టాన్ని గుర్తించకుండా తరుగు పేరు తోటి తేమ పేరుతోటి జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు ఇబ్బందుల గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికే కామారెడ్డి జిల్లా కలెక్టర్ గారు రైస్ మిల్ లెటర్ తో సమావేశం ఏర్పాటు చేశారని మరోపక్క ఈ ప్రభుత్వం జాలి పడితేనే వడలను కొనుగోలు చేస్తామని ఆలోచిస్తుందని దానిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు వడ్ల కలం కు చేరుకున్న తర్వాత వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లాలో వాహనాల కొరత గోనెసంచుల కొరత లేకుండా చూడాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్ గారు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లాలో ఏ రైతుకు ఇబ్బంది జరిగిన ప్రధానంగా వడ్లు వరి పండించిన రైతులకు ఇబ్బందులకు గురి చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని ఆయన మరో మారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు పాల్గొన్నారు



## రామకోటి రామరాజు కళాకారున్ని సన్మానించిన వివిధ సంఘాలు

**అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంలో ఘన సన్మానం**

**30 సంవత్సరాలనుండి వేలాది రకాలుగా వేలాది చిత్రాలను చిత్రించిన రామకోటి రామరాజు**

**కృషి, పట్టుదల ఉంటే సాధించనిది ఏదీ లేదని నిరూపించాడు**

వాయిస్ టుడే అక్టోబర్ 25( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్బంగా గత 30 సంవత్సరాలనుండి అనేక రకాల చిత్రాలను చిత్రిస్తున్న ప్రముఖ కళాకారుడు రామకోటి రామరాజును శుక్రవారం నాడు మహాలక్ష్మి వెంచర్లో కిరణం అసోసియేషన్, లయన్స్ క్లబ్ అసోసియేషన్, ఆర్యవైశ్య అసోసియేషన్, ఐవిఎఫ్ అసోసియేషన్, స్టీల్ సిమెంట్ అసోసియేషన్, సంఘాలు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈరోజు సందర్బంగా మాట్లాడుతూ 30 సంవత్సరాలనుండి పండుగ, పర్వదినాలలో, దేశ నాయకుల జయంతి, వర్థంతి చిత్రాలను, మరియు భగవంతుని చిత్రాలను వేలాది చిత్రాలను వేలాది రకాలుగా చిత్రించిన ఘనత రామకోటి రామరాజు కళాకారునికే సొంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, సిద్ది బిక్షపతి, మల్లేశం గౌడ్, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి శ్రీనివాస్, జగ్గయ్యగారి శ్రీనివాస్, మర్యాల శ్రీనివాస్, అత్తెల్లి కిషన్, దూబకుంట ప్రభాకర్, నంగునూరి వెంకటేశం, కైలాస ప్రశాంత్, అయిత సత్యనారాయణ, నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, అమర నాగేందర్, అత్తెల్లి రవి, అత్తెల్లి నాగేందర్, మర్యాల భద్రప్ప, యెనిశెట్టి మురళి, చందా వికాస్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామరెడ్డి వాయిస్ టుడే అక్టోబర్ 25: కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత రాశీ వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం ఎన్.సి.సి. విద్యార్థులచే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. కళాశాల లోని కంప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించి, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టు పై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న పనికి రాని స్క్రాప్ ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, బోధన అంశాలపై ప్రిన్సిపాల్ కే.విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, లెక్చరర్స్ పాల్గొన్నారు.



## భద్రాద్రిలో తలసేమియా వార్డు ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

భద్రాచలం, అక్టోబర్ 25 (వాయిస్ టు డే ): భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యం లో 20 పడకల తో ఏర్పాటుచేసిన తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వార్డును శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ గవర్నర్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ రెండు రోజుల పాటు భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లో పర్యటించారు. ఇందులో భాగం గా శుక్రవారం భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో దైవ దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ను సందర్శించారు. గవర్నర్ నిధుల నుండి 46 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన 20 పడకల తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వార్డును గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తలసేమియా సికిల్సెల్ ఎనిమియా వ్యాధిని అరికట్టుటకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను అభివృద్ధి పరుచుటకు ఎనిమియా ఆసుపత్రిని కేంద్రం నిధుల నుండి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి పరచుటకు ప్రతిపాదనల పట్ల సానుకూలంగా స్పందించినారు.

తలసేమియా సికిల్సెల్ ఎనిమియా వ్యాధిగ్రస్తులకు వైద్య సదుపాయాలు మెరుగు పరుస్తామని, ఆరోగ్యశ్రీ స్కీం లో నమోదు చేయడానికి అర్హత పొందినదని రెడ్ క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. సుదీర్ఘ కాలం గా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వెంకటరామమ్మ, ప్రవర్ష, ఇందు, సంపత్, కార్తీకేయ లను గవర్నరు పరామర్శించి, నూతన వస్త్రాలను బహుకరించారు. రక్తనిధి కేంద్రంను సందర్శించి తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరికరాలు అందజేస్తున్న ఐటిసి పిఎస్ పిడి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరామ్ నాయక్, ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఫారెస్టు డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్ వై. సూర్యనారాయణ, ఇ, ఇ, శ్రీనివాస్ రావు, వై.భాను ప్రసాద్, జి. రాజారెడ్డి, డా.పి. రాజశేఖర్, డాక్టర్ జి.వి.వి.సుదర్శన్రావు, డాక్టర్ బి.జయ భారతి, వి. కామేశ్వరరావు, పాకాల దుర్గా ప్రసాద్, ఎంవిఐ పుల్లయ్య, అబ్రహం, ఎ. సత్యనారాయణ, బి. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# పశుగణన పారదర్శకంగా నిర్వహించాలి

**తప్పులకి ఆస్కారం లేకుండా అంతర్జాలంలో నమోదు చేయాలి**

**ఉదయం త్వరగా గణన ప్రారంభించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట, అక్టోబర్ 25(వాయిస్ టుడే ప్రతినిధి): పశు గణన పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 21 వ జాతీయ పశు గణనను జిల్లా పశు సంవర్ధక అధికారి శ్రీనివాసరావు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి, పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పశు గణన ప్రతి ఐదు సంవత్సరాలకి ఒక్కసారి లెక్కిస్తారని జిల్లాలో 21 వ జాతీయ పశు గణన 25 అక్టోబర్ 2024 నుండి 02 ఫిబ్రవరి 2025 వరకు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పశు సంవర్దన అధికారి నోడల్ అధికారిగా, 37 మంది డాక్టర్లు సూపర్ వైజర్లు గా, 139 ఎన్యూమరేటర్స్ గా పశు సంవర్ధక సహాయకులు,పారా సిబ్బంది, గోపాల మిత్రులు ఉంటారని తెలిపారు.గేదెలు,ఆవులు, ఎద్దులు, మేకలు, గొర్రెలు, కోళ్లు, పందులు, గాడిదలు, గుర్రాలు, బాతులు, కుక్కలు, కుందేళ్ల లాంటి 16 రకాల పెంపుడు జంతువుల సమాచారన్ని జాతుల వారీగా సేకరిస్తారన్నారు. పశు గణనకి సంబంధించి ఎలాంటి తప్పులకి అవకాశం లేకుండా ఖచ్చితంగా లెక్కించాలని ప్రతి ఇంటికి క్షేత్ర స్థాయి లో వెళ్ళి పశువులను లెక్కించి అక్కడే అంతర్జాలంలో నమోదు చేయాలని, అలాగే పోలీస్ స్టేషన్స్ లో, చర్చి లలో, మసీద్ లలో కుక్కులు పెంచుతారని అలాగే దేవాలయాల గోశాల ఆవులని అలాగే డైరీ ఫారం లలో ఉన్న పశువులను ఎ ఒక్కటి వదలకుండా జాతుల వారీగా లెక్కించాలని అన్నారు. ప్రభుత్వం భవిష్యత్ లో చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు పశు గణన ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.పశుగణన చేయటం ద్వారా పిడుగులు, వరదలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పారదర్శకంగా సహాయ సహకారాలు అందించే విషయం లో చాలా ఉపయోగపడుతుందని అలాగే పశువులపై ఆధారపడి జీవించే కుటుంబాల జీవనోపాదికి తోడ్పడేలా కార్యక్రమాల రూపాకల్పనకు ఉపకరిస్తుందన్నారు.

పశువులు ఉదయం 11గంటల తర్వాత పశుగ్రాసం కొరకు బయటకు వెళ్తాయి కాబట్టి పశుగణన ఉదయం పూటనే ప్రారంభించాలని, గ్రామం లో ఒక చివరి నుండి మరో చివరకు ఒక్క ఇంటిని కూడా వదలకుండా లెక్కించుటకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, రోజు వారి గణన కి సంబందించి నివేదిక అందించాలని తెలిపారు.గ్రామ స్థాయి లో ఉండే పంచాయతీ కార్యదర్శి, మల్టి పర్పస్ వర్కర్ లను, స్వయం సహాయక బృందాల మహిళలను అవసరం ఉన్న చోట సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎడి డాక్టర్ వెంకన్న, డాక్టర్ పెంటయ్య, జిల్లాలోని డాక్టర్లు,పశు సంవర్ధక సహాయకులు,పారా సిబ్బంది, గోపాల మిత్రులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్

మందమర్రి అక్టోబర్ 25 (వాయిస్ టుడే): మందమర్రి ఏరియాలోని కాసిపేట-1 గనిలో పనిచేస్తున్న మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ లకు, సర్ఫేస్ లో వివిధ డెసిగ్నేషన్లో గల ఉద్యోగాల గురించి అధికారులు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జి.ఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ వి.రామదాసు, కాసిపేట గని మేనేజర్ భూ శంకరయ్య, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీష పాల్గొన్నారు.

## చట్టం ఎవరికి చుట్టము కాదు

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ అరెస్ట్**



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 25: పాలమూరు టౌన్: ర్వేనెంబర్ 523 అక్రమాలకు పాల్పడిన కేసులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తమ్ముడు శ్రీకాంత్ గౌడ్, మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లొంగిపోయాడు. పేద ప్రజల భూములు, సర్వేనెంబర్ 523 అక్రమాలు, బెదిరింపులు,భూకబ్జాలు చేసి ఫోర్జరీ సంతకాల తో డాక్యుమెంట్ తయారుచేసి పేదలనునిలువు దోపిడీ చేసిన వారిలో ప్రధాన సూత్రధారిగా ఉన్నారని,ఎఫ్ఐఆర్ లో ఉన్న %ూ%4 నిందితునిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తమ్ముడు శ్రీకాంత్ గౌడ్, ని చివరికి హైదరాబాదులోని ఒక విల్లాల్లో అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్లో కస్టడీలో కి తీసుకున్నట్లు మహబూబ్ నగర్ టౌన్ రూరల్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## యాదాద్రి కొండ పై సంగీత కచేరీ..



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రావణి సంగీత సంస్కృతిక వారిచే భక్తి సంగీత కచేరీ కార్యక్రమాలు నిర్వహించారు.. భక్తి పాటలతో భక్తులను అలరించారు.

## హుస్నాబాద్ పట్టణంలో కొత్తగా నిర్మించిన గ్రంథాలయ భవనం ఆకస్మిక పరిశీలన

**కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా గ్రంథాలయచైర్మన్ కేడం లింగమూర్తి మరియు కాంగ్రెస్ నాయకులు**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 26 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సందర్శించారు. నూతన గ్రంథాలయ భవనానికి మరో 30 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని వాటితో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి త్వరలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామని కేడం లింగమూర్తి తెలిపారు. అదేవిధంగా గజ్వేల్, దుబ్బాక, మీరుదొడ్డి లలో కూడా గ్రంథాలయాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు, సాహితీ వేత్తలకు గ్రంథాలయాలు అన్ని విధాలుగా ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, మేధావులు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే ప్రభుత్వంపై మిలిటెంట్ పోరాటాలే

**రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీని నెలకొల్పాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**




వాయిస్ టుడే అక్టోబర్ 25( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మిలిటెంట్ పోరాటాలు చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రావడానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం ఉందన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని, ఫీజు బకాయిల విడుదల పై అనాడు రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని ఫీజు బకాయిలను 27లోపు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని, సిఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు..శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎడ్ల గురువారెడ్డి భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు..

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయని గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటనీ , గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు , నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని రాష్ట్రంలో విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న రేవంత్ రెడ్డి విద్యాశాఖ కి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడం లో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని,అదే విధంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీ ని నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చలో సచివాలయం నిర్వహిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగెం మధు,జేరిపోతుల జనార్ధన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్,జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్,నాయకులు యాశీన్,కార్తిక్ లు ఉన్నారు .

# మొద్దు నిద్ర వీడి కార్మికుల కష్టాలు తీర్చాలి లేబర్ సైట్‌ను వెంటనే పునరుద్ధరించాలి డిమాండ్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 25 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి కాంట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) (MCPI(U%), అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం(%ాా×జుఖ%)ల ఆధ్వర్యంలో అడ్డ కూలీల కష్టాలు తీర్చాలని, లేబర్ సైట్ ను వెంటనే పునరుద్ధరించాలని అసంఘటిత కార్మికులతో పెద్ద ఎత్తున రాస్తారోకో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని ఆశతో ఈ ప్రాంత యువత ఎన్నో కలలు కన్నారని, చదువుకున్న యువతకు ప్రభుత్వాలు ఉద్యోగ నియామకాలు చేపట్టక పోవడంతో నిరుద్యోగం పెరిగి నూటికి 90శాతం మంది కూలి పని చేసుకుంటున్నారు. 2 నెలలుగా కార్మిక శాఖకు చెందిన ఆన్లైన్ సైట్ పనిచేయక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, చాలా మంది కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని, కార్డు ఉన్నవారి సమయం కావడంతో రినివల్ కావడంలేదని, కార్మికులకు కార్మిక శాఖ నుండి రావాల్సిన డెత్, బర్త్, మ్యారేజ్ లాంటి తదితర బెనిఫిట్స్ అందడం లేదని, పొరపాటున కార్మికునికి అనుకోకుండా ఏదైనా జరిగి అంగ వైకల్యం కలిగితే అతనికి రావాల్సిన బెనిఫిట్స్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2నెలల నుండి సైట్ ఓపెన్ చేయాలని




కలెక్టర్ తో పాటు ఆయా శాఖలకు సంబందించిన అధికారులకు ఎన్నో సార్లు వినతిపత్రాలు అందించిన స్పందన లేదని, కార్మిక శాఖ నిద్రవ్యవస్థను విడనాడాలని, కార్మిక శాఖ మంత్రి, కమీషనర్ వెంటనే స్పందించి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి కార్మికునికి లేబర్ కార్డులు అందించాలి 2నెలలుగా ఇబ్బందులు పడుతున్న కార్మికులకు న్యాయం చేయాలని వారి రినివల్ టైం పొడిగించాలని, లబ్ధిదారులకు లబ్ది చేకూరేలే చర్యలు తీసుకోవాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు ఆరెపల్లి రమేష్, రామకృష్ణ, సతయ్య, శంకర్, రాజయ్య తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## సిద్దిపేట పట్టణంలో ధర్మ యుద్ధ మహాసభ

**28న సిద్దిపేటకు మందకృష్ణ మాదిగ రాక**

**ధర్మ యుద్ధ సన్నాహక సభ**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 26 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఈనెల 28న సిద్దిపేటలో జరగబోయే ధర్మ యుద్ధ మహాసభకు సంబంధించిన ముఖ్య కార్యకర్త సమావేశం జరిగింది సమావేశంలో త్వరలో ఏర్పాటు చేయనున్న ధర్మ యుద్ధ సభ కోసం ఈనెల 28న సిద్దిపేటలో జరిగే ఉమ్మడి మెదక్ జిల్లా సన్నాక సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరై, దిశ నిర్దేశం చేస్తారని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ తెలిపారు. ఈ మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ %వీ=ూా% అనుబంధ సంఘాల ఉమ్మడి మెదక్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ సన్నాక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలను భర్తీలను చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధపడుతున్నందుకు నిరసనగా ధర్మ యుద్ధ మహాసభ చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లిగారి యాదగిరి మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు పెర్క పరుశురామ్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్ మాదిగ, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ, ఎంఈఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ గసికంటి హరికిషన్, ముక్కెర సంపత్ కుమార్, పొన్నాల ఫ్రాన్సిస్, గడిపే బాలు, జనగాం మల్లేశ్, బిజెపి నాయకులు బోనగిరి రవి, బిఆర్ఎస్ నాయకులు సిరిసిల్ల సతీశ్ తదితరులు పాల్గొన్నారు

## హరిఓం ఇనుప పైపులు కంపెనీపై చర్యలు తీసుకోవాలి

మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 25: జడ్చర్ల :బాలానగర్ మండలం పరిధిలో ఉన్న పెద్దాయిపల్లి, శేరిగూడ, కేతిరెడ్డిపల్లి, గ్రామాల రైతులు హరిఓం ఇనుప పైపుల తయారీ కంపెనీ పై పర్యావరణ, అటవీ, మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కి వినతి పత్రం అందజేయడం జరిగింది పై గ్రామలా శివారి లో కంపెనీ నడుపుతూ యజమానుల నిర్లక్ష్యం వలన కలుషితమైన నీటిని విడుదల చేస్తున్నారు నీరు కలుషితమైన ఈ నీటిని తాగడం వల్ల జంతువులు మృతి చెందడం జరిగింది. చుట్టుపక్కల ఉన్న రైతులు నష్టాన్ని జరుగుతుందని కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ బోర్డ్, హైదరాబాద్ తనిఖీ నిర్వహించి, తక్షణమే కంపెనీపై చర్యలు తీసుకోవాలని పర్యావరణ శాఖ మంత్రి చర్యలు తీసుకొని వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో జె. భాస్కర్ రెడ్డి, జె. రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, వి. చెన్నరాయుడు పాల్గొన్నారు.




## యాదాద్రీశుడి సేవలో మంత్రి సతీమణి కోమటిరెడ్డి సబిత

వాయిస్ టూడే, యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి శ్రీమతి కోమటిరెడ్డి సబితారెడ్డి శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా, ఈఓ భాస్కర్ రావు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.




## ఉమ్మడి నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

**MLC అలుగుబెల్లి నర్సిరెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 25: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు ఉన్నత పాఠశాల సుజాతనగర్, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల చుంచుపల్లి, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, చుంచుపల్లి ఉమెన్స్ కా డిగ్రీ ,జూనియర్ కాలేజీలు. రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఏ హెచ్ ఎస్ పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పాల్వంచ సోషల్ వెల్ఫేర్ గురుకులం పాల్వంచ కేజీబీవీ పాల్వంచ లను సందర్శించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలని కోరినారు. తను ఐదున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా చేసిన పనులను నిబద్ధతను ఎమ్మెల్సీ డెవలప్మెంట్ ఫండ్ ఖర్చుల వివరాలను తెలియజేస్తూ విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందాలన్న ,కాపాడాలన్న ప్రశ్నించే తత్వం గల మరియు సిద్ధాంతం పై పనిచేసే వ్యక్తినైన తను మరొకసారి పోటీ చేస్తున్న సందర్భంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయుల, అధ్యాపకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా అధ్యక్షులు బి. కిషోర్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణ జిల్లా కార్యదర్శిలు ఎం. వెంకటేశ్వర్లు బి.బిక్కు ఎం.రాజయ్య ,ఎం. పద్మారాణి డి.తావుర్య ,మండల బాధ్యులు పాషా, యం .రామదాసు రాములు ,శంకర్ ,వరలక్ష్మి, అక్బర్ ,మణిరాం గాంధీ, జానకి పాల్గొన్నారు.



## 13L కెనాల్ కాల్వ భూములు కోల్పోతున్న రైతులు ఆర్డీవో కువినతిపత్రం అందజేత

**కాలువ నిర్మాణ పనులు రద్దు చేయాలని రైతుల డిమాండ్**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 26 ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 13 ల్ కెనాల్ కాల్వ కొరకు భూములు కోల్పోతున్న రైతులు శుక్రవారం హుస్నాబాద్ ఆర్ డి ఓ కు వినతి పత్రం అందజేశారు. 13 ల్ కెనాల్ కాల్వ పనులు కు భూసేకరణ పనులు నిలిపివేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. ఈ కాల్వ ప్రతిపాదనవల్ల విలువైన భూములు కోల్పోతామని, ఇండ్ల మధ్య వెళ్లడం ద్వారా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులు కోరుతున్నారు.ఈ ప్రతిపాదనలో బలహీన వర్గాల ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఉన్నాయని, ఈ కాల్వ వల్ల మున్సిపల్ ఆదాయం కోల్పోయి పట్టణ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని తెలిపారు. ఈ కాలువ పేరిట తమ భూములను ఇచ్చేది లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిపై దృష్టిసారించి కాలువ నిర్మాణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూములు కాపాడుకో వడానికి ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగు కృష్ణ స్వామి, రాజిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జాల జ్యోతి కుమార్, బూరుగు శ్రీనివాస్, శ్రీకాంత్, మంద కనక చంద్రం, పుష్ప, రజిత పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్ళ అరెస్టు

ముదిగొండ మండలం అక్టోబర్ 25 వాయిస్ టుడే బీ ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గం..ల సమయంలో ముదిగొండ పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ.మురళీ ఉత్తర్వుల ప్రకారంగా కమలాపురం గ్రామ శివారున పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఏఎస్ఐ సాంబశివ రావు తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న కమలాపురంకు చెందిన గంటల బ్రహ్మం, నల్లగొండ లక్ష్మయ్య, మొహమ్మద్ మస్తాన్, తూటిపల్లి గోపి అనువారిని పట్టుకుని వారి దగ్గరనుండి నగదు రూ,, 3,130/- లు మరియు 102 పేకముక్కలను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ధ

## అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న లాడ్జ్ సీజ్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి పట్టణ పరిధి పాతగుట్టలో లాడ్జ్ పై సీఐ రమేష్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేసి ఫ్యామిలీ రూమ్స్ లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న అద్దె గదుల నిర్వహకున్ని అదుపులోకి తీసుకుని.ఆర్ డీఓ ఆదేశాల మేరకు లాడ్జ్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.. ఇకపై లాడ్జ్ లలో నిబంధనలకు విరుద్ధంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు సీఐ రమేష్ కుమార్..



# ఉత్పత్తి , రక్షణతో పాటు సింగరేణి విస్తరణకు కార్మిక సంఘాల సహకారం అవసరం

**ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ముందడుగు**

**గుర్తింపు, ప్రాతినిథ్య కార్మిక నాయకుల శిక్షణ ముగింపు సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 25: సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలతో పాటు కంపెనీ చేపడుతున్న వ్యాపార విస్తరణ చర్యలకు కార్మిక సంఘాల సహకారం ఎంతో అవసరమని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం సాయంత్రం జరిగిన గుర్తింపు, ప్రాతినిథ్య కార్మిక నాయకుల 4 రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగులు పూర్తి పనిగంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించేలా చూడడంలో కార్మిక సంఘాలు కూడా తోడ్పాటు అందించాలన్నారు.

ఈ ఏడాదికి నిర్దేశిత 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి కార్మికులను మరింత చైతన్య పరచాలని సూచించారు. ఉత్పాదకత పెరిగితేనే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో సింగరేణి సంస్థ 100 మిలియన్ టన్నుల లక్ష్యంగా ముందుకు పోతోందని, అలాగే వ్యాపార విస్తరణలో భాగంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధమవుతుందన్నారు.

సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలకు కార్మిక సంఘాలు



సంపూర్ణ సహకారం అందించాల్సి ఉంటుందన్నారు. సింగరేణికి ఆర్థిక పరిపుష్టి కలిగించడం కోసమే వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకతను గణనీయంగా పెంచిన పక్షంలో కోల్ ఇండియా తరహాలో ఆధునిక టెక్నాలజీ, ఉత్పాదకత పెంపుదల వంటి అంశాలపై పరిశీలన జరపడానికి కార్మిక సంఘాల నాయకులను విదేశీ పర్యటనకు పంపించే విషయమై ఆలోచన చేస్తామని చెప్పారు. మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ శిబిరం కార్మిక నాయకుల నాయకత్వ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్ పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజకుమార్, ప్రాతినిథ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ ప్రసాద్ ప్రసంగించారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రామేశ్వరరావు స్వాగతం పలకగా కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం. సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ పర్సనల్ కవితా నాయుడు ఏజీఎం లక్ష్మీనారాయణ డీజీఎంలు అజయ్ కుమార్ రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సింగరేణి మానవ వనరుల అభివృద్ధి విభాగం, పారిశ్రామిక సంబంధాల విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ సీఎండీ ఎన్. బలరామ్ సర్టిఫికెట్ లను అందజేశారు.